http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 10 ఆగస్టు 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



- 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనండి
- దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చిన మోదీ
- ఆగస్ట్ 9 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు
- వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మరింత ప్రత్యేకం

# దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు



## పెద్ది లేడని బాధపడొద్దు..
# పెద్దన్నగా నేనున్నా



- నల్లబెల్లిలో సుదర్శన్‌రెడ్డి దశదిన కర్మకు హాజరైన కేసీఆర్
- ఆత్మీయుడి కుటుంబాన్ని ఓదార్చుతూ భావోద్వేగానికి గురైన మాజీ సీఎం
- 'పెద్ది భౌతికంగా మన మధ్య లేకపోయినా ఎలాంటి ఆందోళన చెందొద్దు.. ధైర్యం కోల్పోవద్దు
- కుటుంబానికి పెద్దదిక్కుగా నేనున్నా. పార్టీ అండగా ఉంటుంది

వరంగల్

తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లేరన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మీయుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం ఎర్రవెల్లి ఫాంహౌస్ నుంచి వరంగల్ జిల్లా నల్లబెల్లికి మధ్యాహ్నం 3.50 గంటలకు వచ్చారు. తొలుత పెద్ది చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం పెద్ది భార్య స్వప్న, పిల్లలు, తల్లి అమృతమ్మ, అన్నదమ్ములు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. పిల్లలను అక్కున చేర్చుకుని కాసేపు - మిగతా3లో



## యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది

- 'ఏదో ఒకరోజు అమిత్ షా సమాధానం చెప్పక తప్పదు
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని తప్పుపట్టిన రాహుల్
- విద్యార్థుల ప్రతిధ్వని కార్యక్రమంలో ఓ విద్యార్థి ఆవేదనను పంచుకున్న కాంగ్రెస్ అగ్రనేత

# నేడే ఆఖిరు

## ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది

- రాత్రి 12 గంటల వరకు ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోవాలని బీఎల్ఓలకు ఆదేశం
- ఫారం ఇవ్వకుంటే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు తొలగింపు
- భవిష్యత్తులో పౌరులకు కీలకంగా మారనున్న సర్--2026 జాబితా
- తుది జాబితాలో పేరు లేకుంటే భవిష్యత్తులో చిక్కులు
- మళ్లీ కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటే తిప్పలు



హైదరాబాద్

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)-2026 కార్యక్రమంలో భాగంగా మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కి ఇంకా సమర్పించలేదా? అయితే త్వరపడండి. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది. ఫారం ఇవ్వకుంటే ఈ నెల 17న ప్రచురించనున్న సర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరును తొలగించనున్నారు. ఒకవేళ ముసాయిదా జాబితాలో పేరు తొలగిస్తే మళ్లీ కొత్తగా ఓటరుగా నమోదు కావడానికి ఫారం--6 దరఖాస్తు చేసుకోక తప్పదు. దీనికితోడు సర్--2002 ఓటర్ల జాబితాలో ఉన్న మీ ఓటు లేదా మీ బంధువుల ఓట్ల వివరాలను స్వీయధ్రువీకరణ ఫారంలో నింపి ఇవ్వాల్సి ఉంటుంది. సర్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుతోపాటు - మిగతా3లో

## బోనమెత్తిన
# పాతబస్తీ



- కన్నుల పండువగా లాల్‌దర్వాజా బోనాలు
- మొదటి బోనం సమర్పించిన దేవేందర్ గౌడ్ కుటుంబం
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్
- బంగారు బోనమెత్తిన కొండా సురేఖ.. అలరించిన పోతరాజులు

చాంద్రాయణగుట్ట

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి 118వ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం కనుల పండువగా కొనసాగాయి. మహిళా భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో బోనాలను తీసుకురాగా....యువకులు పోతరాజు వేషధారణలో భక్తులను విశేషంగా అలరించారు. శివసత్తుల చిందులతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. జోగినీలు మెట్ల బోనాలతో నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. తెల్లవారుజామున 3 గంటలకు జల్లి కడువా, 4 గంటలకు బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు మాజీ మంత్రి టి.దేవేందర్ గౌడ్ - మిగతా3లో

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



## పీఓకేలో మారుతున్న సమీకరణాలు

- పాకిస్థాన్ పాలకులపై స్థానికుల ఆగ్రహం
- ఉగ్రమూకల మనుగడ ఇక కష్టమేనా!
- పీఓకేలో ఇస్లామాబాద్ పాలకుల ఏకపక్ష విధానాలు
- స్థానిక ఆకాంక్షల అణచివేత, జమ్మూకశ్మీర్ వలసదారుల రాజకీయ ఆధిపత్యంపై దశాబ్దాలుగా గూడుకట్టుకున్న అసంతృప్తి
- ప్రస్తుతం హింసాత్మక నిరసనలు, తిరుగుబాటు



# దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు

భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు సిద్ధమవుతున్న వేళ దేశ ప్రజలంతా 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం పిలుపునిచ్చారు. మన త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం మాత్రమే కాకుండా, దేశం కోసం ఎప్పటికప్పుడు అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అందించే శక్తి అని మోదీ అభివర్ణించారు. ఆదివారం రోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందేశం ఇచ్చారు. హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో ఉత్సాహంగా పాల్గొని, వికసిత్ భారత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలన్న సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రజల్ని కోరారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలని అభ్యర్థించారు. ఇంకా ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారానికి ఒక ప్రత్యేకత ఉందని మోదీ పేర్కొన్నారు. మన జాతీయ గేయం వందేమాతరం రూపకల్పన జరిగి 150 ఏళు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకల్ని వందేమాతరానికి అంకితం ఇవ్వడం గర్వకారణమని వెల్లడించారు.

2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా ప్రచారం ఇప్పుడు కోట్లాది మంది పౌరులు స్వచ్ఛందంగా పాల్గొనే జాతీయ సంప్రదాయంగా మారింది. దీని ద్వారా ప్రజలకు త్రివర్ణ పతాకంతో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం సహా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల్ని గుర్తు చేసుకోవడం, దేశభక్తి, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాలు. ఈసారి ఆగస్టు 6న హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌ను లాంఛ్ చేయగా ఆగస్ట్ 9 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



### సెల్ఫీ విత్ తిరంగా, బైక్ ర్యాలీలు, ప్రత్యేక పోటీలు

ఇక 150 ఏళ్లగా 'వందేమాతరం' దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలిస్తోందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ఇండిపెండెన్స్ డే సందర్భంగా అదే స్ఫూర్తి ప్రతి వీధిలో, ప్రతి ఇంటిలో ప్రతిధ్వనించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక్కడ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రజలు దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఈసారి క్యాంపెయిన్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు, తిరంగా ర్యాలీలు, తిరంగా కచేరీలు, బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో త్రివర్ణ పతాక రంగులతో ప్రత్యేక అలంకరణలు, లైటింగ్ కార్యక్రమాలు, వినూత్న కాన్సర్ట్‌లు, రంగోలి పోటీలు కూడా ఏర్పాటు చేయనున్నారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దానితో సెల్ఫీ తీసుకొని ఆ ఫొటోను ఫ్టుతీస్త్రఫ్టుతీఅతీఘఅస్త్రు.ఎశీఎ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని అధికారులు కోరారు.

### దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా జోరందుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పుదుచ్చేరిలో ఆదివారం రోజు ఈ హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్నారు. మురుగా థియేటర్ సిగ్నల్ వద్ద ఈ యాత్రను నిర్వహించగా భారీ సంఖ్యలో జనం భాగస్వాములయ్యారు. తమిళనాడులోని తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ఈ యాత్రకు హాజరయ్యారు. ఇక త్రివర్ణ పతాకం దేశ గర్వం, ఐక్యతకు ప్రతీక అన్నారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్. ప్రధాని మోదీ నాయకత్వంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరి హృదయంలో త్రివర్ణ పతాకాన్ని భాగం చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఇక హర్ ఘర్ తిరంగా 2026ను దేశవ్యాప్తంగా దేశభక్తి పండగగా జరుపుకోవాలని మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు.

### 'డూ ఆర్ డై' పిలుపు స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపు

ఇంకా అండమాన్ నికోబార్ దీవుల నుంచి మణిపుర్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, సిక్కిం వరకు పలు ప్రాంతాల్లో ఆదివారం తిరంగా యాత్రలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. అండమాన్ రాజధాని శ్రీ విజయపురంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రారంభించారు. ఆగస్టు క్రాంతి దివస్ సందర్భంగా ఫ్లాగ్ పాయింట్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. 1942 ఆగస్ట్ 8న మహాత్మా గాంధీ ఇచ్చిన 'డూ ఆర్ డై' పిలుపు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. భారత్ ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని దేశ ప్రయోజనాలు, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి డెహ్రాడూన్‌లోని గాంధీ పార్క్‌లో నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు వేలాది మందితో కలిసి తిరంగా యాత్ర నిర్వహించారు. జమ్మూకశ్మీర్ పుల్వామా జిల్లాలో కూడా నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో వందలాదిగా విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మణిపుర్ ఇంఫాల్‌లో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో సీఎం ఖేమ్‌చంద్ సింగ్, సిక్కిం గ్యాంగ్‌టక్‌లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు డీఆర్ థాపా తిరంగా యాత్ర నిర్వహించారు. మొత్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం, దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత, దేశభక్తి సందేశాన్ని విస్తృతంగా చాటుతోంది.

# పీఓకేలో మారుతున్న సమీకరణాలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) అసెంబ్లీ ఎన్నికల వేళ రావల్‌కోట్ ప్రాంతం ప్రస్తుతం అశాంతి, నిరసనలతో అట్టుడుకుతోంది. ఇస్లామాబాద్ పాలకుల ఏకపక్ష నిర్ణయాలు, స్థానిక ప్రజల ఆకాంక్షల అణచివేత, జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చిన వారి రాజకీయ ఆధిపత్యం నేపథ్యంలో దశాబ్దాలుగా స్థానికుల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న వ్యతిరేకత ఒక్కసారిగా పెల్లుబికింది. పాకిస్థాన్ ప్రభుత్వం, ఆ దేశ ఆర్మీ స్థానిక ప్రజల ఆకాంక్షలను కాలరాస్తూ, వారి రాజకీయ హక్కులను అణచివేస్తుందన్న కారణంతో పీఓకేలోని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో జులై 27 నుంచి ఆగస్టు 1 మధ్యకాలంలో ఈ ప్రాంతంలో పరిస్థితులు పూర్తిగా అదుపుతప్పాయి. స్థానిక హక్కుల పరిరక్షణను కోరుతూ ప్రజలు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు ఆగ్రహంతో భద్రతా బలగాలకు చెందిన వాహనాలను దగ్ధం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భద్రతా బలగాలు పలుచోట్ల జరిపిన కాల్పుల్లో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.



### నిరసనలకు కారణాలు ఏంటి?

స్థానిక ప్రజల ఆకాంక్షలను పాకిస్థాన్ ఆర్మీ, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి పీఓకే జనాల్లో ఉంది. దశాబ్దాల క్రితం జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చి వచ్చి స్థిరపడిన వారు రాజకీయ ఆధిపత్యం చలాయించడం ఈ అసంతృప్తికి ఆజ్యం పోసింది. స్థానిక ఆకాంక్షలను పక్కనపెట్టి, పూర్తిగా పాకిస్థాన్ జాతీయ అజెండాకు అనుకూలంగా వలసదారులు వ్యవహరించడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం తెప్పించింది. గిల్గిత్–బాల్టిస్థాన్ స్వయం ప్రతిపత్తిని కుదించేందుకు జరిగిన ప్రయత్నాలు, ఆ ప్రాంతాలను సాధారణ ప్రావిన్సులుగా మార్చాలన్న ఇస్లామాబాద్ పాలకుల ఆలోచనలు ఈ అగ్నికి మరింత ఆజ్యం పోశాయి. ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పట్టు బిగించాలని చూస్తున్న ఇస్లామాబాద్ పాలకులు, దశాబ్దాలుగా ఇక్కడి ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ వస్తున్నారు. ఇక్కడ సరైన ప్రజాస్వామ్య వ్యవస్థను అమలు చేయకుండా ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ వచ్చింది.

### 370 రద్దు తర్వాత పరిణామాలు

2019లో ప్రధాని నేతృత్వంలోని కేంద్రం ఆర్టికల్ 370ని రద్దు చేసింది. జమ్మూకశ్మీర్‌కు ఉన్న స్వయంప్రతిపత్తి హోదాను రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా గుర్తించింది. ఈ పరిణామం సరిహద్దు అవతిలి వైపు ఉన్న పీఓకేలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ముఖ్యంగా గిల్గిత్–బాల్టిస్థాన్‌తో పాటు పీవోకేలోని ఇతర ప్రాంతాల్లో స్థానిక రాజకీయ పార్టీలకు ఓ రకంగా ధైర్యాన్ని నూరిపోసింది. ఈ ప్రాంతాలను పాకిస్థాన్ రాజ్యాంగ చట్రంలోకి బలవంతంగా తీసుకురావడానికి, ప్రత్యేక హోదాను తొలగించడానికి ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి. 2020లో ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ ప్రభుత్వం గిల్గిత్–బాల్టిస్థాన్‌కు 'తాత్కాలిక ప్రావిన్షియల్ హోదా'ను కల్పించే ప్రయత్నం చేసింది. ఈ హోదా ఇస్తే అంతా ఈ ప్రాంతానికి మంచే జరుగుతుందని నమ్మించింది. కానీ, స్థానికులు దానికి ఒప్పుకోలేదు. తమ ప్రాంతానికి శాశ్వత హోదా తేలేనంత వరకు దీనిని పాకిస్థాన్‌లో అధికారికంగా కలిపేయడం చట్టవిరుద్ధమంటూ వారు నినదించారు. తాత్కాలిక హోదా ముసుగులో పాకిస్థాన్ తమ ప్రాంతాన్ని శాశ్వతంగా ఆక్రమించుకోవాలని చూస్తోందని అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ విధానాలకు వ్యతిరేకంగా ఒక కొత్త తరహా ప్రతిఘటనకు సిద్ధమయ్యారు.

### రాజకీయ ఆధిపత్యం వలసదారులదే

పీఓకే అసెంబ్లీ ఎన్నికలు జులై 27, ఆగస్టు 2, ఆగస్టు 10 తేదీల్లో మూడు విడతలుగా జరిగాయి. పీఓకే లెజిస్లేటివ్ అసెంబ్లీలో మొత్తం 53 స్థానాలు ఉండగా, జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చిన శరణార్థుల కోసం ప్రత్యేకంగా 12 స్థానాలు రిజర్వ్ చేశారు. ఇందులో జమ్మూ, కశ్మీర్ వారికి చెరో 6 స్థానాలను కేటాయించారు. పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఈ శరణార్థులు పాకిస్థాన్ జాతీయ పార్టీల తరపున ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రతి ఎన్నికల్లోనూ ఫలితాలను శాసిస్తున్నారు. అయితే, ఈ 12 మంది సభ్యులు పీవోకే స్థానిక ప్రజల ఆకాంక్షలను ఏమాత్రం ప్రతిబింబించడం లేదని, కేవలం పాకిస్థాన్ రాజకీయ ప్రయోజనాలే నెరవేరుస్తున్నారని స్థానికులు గట్టిగా నమ్ముతున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కశ్మీర్‌ను తమ 'ధమని'గా అభివర్ణిస్తూ, వేర్పాటువాద ఉద్యమానికి మద్దతునిచ్చాయి. ఈ నేపథ్యంలో కశ్మీర్ నుంచి వచ్చిన వారిని వ్యతిరేకిస్తే అది ద్రోహంతో భావన ఒకప్పుడు ఉండేది. రానురానూ పాకిస్థాన్ ప్రభుత్వాలు వారికి ఇచ్చే ప్రాధాన్యత పెరగడం, స్థానికుల మనోభావాలను పట్టించుకోకపోవడం జరుగుతూ వచ్చింది. శరణార్థుల రాజకీయ ప్రాభవం కూడా భారీగా పెరిగింది. ఈ పరిణామాలతో స్థానిక ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకున్నాయి.

### అప్పుడు జమ్మూకశ్మీర్‌లో, ఇప్పుడు పీఓకేలో హింస

ఒకప్పుడు జమ్మూకశ్మీర్‌లోని 10 జిల్లాల్లో ఎన్నికలు ఉంటే భారీగా బలగాలను మోహరించేవారు. పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా బలగాలను కేటాయించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి జమ్మూకశ్మీర్‌లో లేదు. కానీ, అలాంటి ఉద్రిక్త పరిస్థితులు పీఓకేలో తలెత్తున్నాయి హింసాత్మక వాతావరణం జమ్మూకశ్మీర్ నుంచి పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌కు పాకింది. గతంలో జమ్మూకశ్మీర్‌లో ఎలాంటి వ్యతిరేకత ఉండేదో, ఇప్పుడు అక్కడి ప్రజలు పూర్తిగా పాకిస్థాన్ వ్యతిరేకంగా మారుతున్నారు.

### జేఏఏసీ ఎన్నికల బహిష్కరణ– అట్టుడికిన ముజఫరాబాద్

కశ్మీర్, ఎల్ఓసీ అవతలి వైపు నుంచి స్వల్పకాలిక బస లేదా శాశ్వతంగా స్థిరపడేందుకు వచ్చిన వారికి ఒకప్పు స్వాగతం పలికిన పీఓకేలోని ముజఫరాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తతలో దద్దరిల్లింది. ఎన్నికలలో భాగంగా ముజఫరాబాద్‌లో నిర్వహించిన రెండో దశ పోలింగ్‌లో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. అక్కడ ఉన్న మొత్తం 1,483 పోలింగ్ కేంద్రాలలో కేవలం 209 కేంద్రాలను మాత్రమే సాధారణమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించింది. మిగిలిన అన్ని కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా పేర్కొన్నదన్నదంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో ఏర్పాటైన 'జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ' (జేఏఏసీ) జమ్మూకశ్మీర్ శరణార్థుల కోసం కేటాయించిన 12 రిజర్వుడ్ స్థనాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తోంది. స్థానిక హక్కులు, పౌర సమస్యలపై పోరాడుతున్న జేఏఏసీ ఈ ఎన్నికలను బహిష్కరించింది. తద్వారా స్థానికుల ఆకాంక్షలకు బలమైన గొంతుకగా నిలిచింది. స్థానికులను రెచ్చగొడుతుందన్న కారణంతో ప్రభుత్వం ఈ సంస్థపై నిషేధం విధించినప్పటికీ దీనికి ఉన్న ప్రజల మద్దతు మాత్రం ఏమత్రం తగ్గలేదు.

### ఉగ్రవాద స్థావరాలపై తీవ్ర ప్రభావం

పీఓకేలో పెరుగుతున్న ప్రజాగ్రహం ఆ ప్రాంతంలో దశాబ్దాలుగా వేళ్లూనుకున్న ఉగ్రవాద సంస్థలు, కమాండర్లపై పెను ప్రభావం చూపే అవకాశం ఉంది. హిజ్బుల్ ముజాహిదీన్ వంటి గ్రూప్‌లకు చెందిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు భారత భద్రతా బలగాల మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నారు. వీరికి ఇప్పటివరకు స్థానికంగా లభిస్తున్న మద్దతే ప్రధాన రక్షణగా నిలుస్తోంది. చేపకు నీరు ఎంత ముఖ్యమో, ఉగ్రవాద గ్రూప్‌లకు స్థానికుల మద్దతు అంత ముఖ్యం. ఈ చందంగా ఇప్పుడు స్థానిక ప్రజల్లో పాకిస్థాన్, దాని అనుకూల శక్తులపై అసంతృప్తి పెరిగిపోతుండటంతో, ఈ ఉగ్రవాద స్థావరాలకు లభిస్తున్న ఆదరణ క్రమంగా సన్నగిల్లుతోంది. స్థానిక మద్దతు కరువవుతున్న తరుణంలో ఉగ్రవాద కమాండర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, భవిష్యత్తులో ఇది మరింత అంతర్గత కలహాలకు దారితీసే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది

నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. అమిత్ షా ఏదో ఒకరోజు సమాధానం చెప్పక తప్పదన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పటానికి బదులు వారినే క్షమిస్తున్నానని ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్?' (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమంలో ఓ విద్యార్థి తనతో పంచుకున్న ఆవేదనను రాహుల్ 'ఎక్స్' ద్వారా ఆదివారం పంచుకున్నారు.

ఉన్న భూమి అమ్మి, అదీ చాలక అప్పులు చేసి మరీ పరీక్షకు సిద్ధమైతే చివరికి దక్కిందేమీ లేదని బాధిత విద్యార్థి వాపోయినట్లు రాహుల్? చెప్పారు. ఇప్పుడు తనకు ఏదారీ కనిపించటం లేదని అతడు తనతో చెప్పినట్లు తెలిపారు. ఇది ఆ విద్యార్థి వైఫల్యం కాదని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వలేని ప్రస్తుత వ్యవస్థ వైఫల్యమని ఆయన విమర్శించారు. యువతే దేశానికి వెలుగు అని, వారికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

### 'యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది'

ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశపు గొప్ప బలం యువతేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, యువ భారతీయులకు తమ గళాలను, ఆందోళనలను వినిపించడానికి, తమ హక్కులు, కలలు, ఆకాంక్షల కోసం పోరాడటానికి ఒక వేదికను అందించడంలో ఐవైసికి ఉన్న ప్రాముఖ్యాన్ని ఎక్స్?లో ప్రస్తావించారు."ఐవైసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ సభ్యులందరికీ శుభాకాంక్షలు. భారతదేశపు అతిపెద్ద బలం దాని యువతే. యువ భారతీయులకు ఒక వేదికను అందించడంలో ఐవైసికి అద్భుతమైన చరిత్ర ఉంది. యువత తమ గొంతుకనను వినిపించడంలో, వారి సమస్యలను లేవనెత్తడంలో, వారికి వ్యతిరేకంగా రూపొందించిన వ్యవస్థతో పోరాడడంలో, ఐవైసి ప్రతి అడుగులోనూ వారికి అండగా నిలుస్తుంది" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, రాహుల్ గాంధీ ఉత్తర్?ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని కెపి గ్రౌండ్‌లో శనివారం 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

### ఐవైసీని ఎప్పుడు స్థాపించారు?

భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగమైన భారత యువజన కాంగ్రెస్ 1960 ఆగస్టు 9న స్థాపించారు. ఈ పార్టీ గతంలో కాంగ్రెస్ పార్టీలోనే ఒక భాగంగా ఉండేది. ఆ తర్వాత,అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దీనిని ఒక అనుబంధ సంస్థగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం, ఈ సంస్థలో రెండు కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈ సంస్థ 'శక్తి సూపర్ షీ' అనే ప్రచారంతో సహా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది0. అయితే, వీటి ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ పార్టీతో మహిళల దేశవ్యాప్త అనుబంధాన్ని, భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బలోపేతం చేయడం. ఇతర కార్యక్రమాల్లో భారత్ జోడో నాయకత్వ కార్యక్రమం, పెహ్లో ఓటు, ఇందిరా ఫెలోషిప్, యువత హక్కుల కోసం గళం విప్పడం వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉదయ భాను చిబ్, కృష్ణ అల్లవారు ఈ సంస్థకు అధ్యక్షుడిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

### ఆదివాసీలే అసలైన యజమానులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం(ఆగస్టు 9) సందర్భంగా దేశంలోని ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ రాహుల్? గాంధీ ఎక్స్?లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీలే దేశపు అసలైన యజమానులని, వారి విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు భారతదేశానికి లభించిన అమూల్యమైన వారసత్వ సంపదగా ఆయన కొనియాడారు. భూమి, అటవీ సంపదపై వారికి ఉన్న హక్కులతో పాటు, వారి అస్తిత్వం ఆత్మగౌరవం కోసం సాగే పోరాటంలో వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళు లర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు..

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్‌ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

# రాత పరీక్షకు పక్కా వ్యూహం

తెలంగాణ పోలీస్ నియామక మండలి పోలీస్, ఎస్పీఎఫ్, ఫైర్, జైళ్ల శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి వేర్వేరుగా 4 నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో వేలాది మంది యువత ప్రస్తుతం రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఖాకీ యూనిఫామ్ ధరించాలంటే కేవలం చదువుపైనే కాకుండా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణపై కూడా దృష్టి పెట్టాలి. లక్ష్యంపై గురి, నిరంతర శ్రమ అనే సూత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగితే పోలీస్ ఉద్యోగం సాధించడం కష్టమేమీ కాదని నిపుణులు సూచిస్తున్నారు. సమయాన్ని వృథా చేయకుండా ఇప్పటి నుంచే సన్నద్ధతను ముమ్మరం చేయాలని చెబుతున్నారు.

పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థులు ముందుగా అధికారిక సిలబస్‌పై పూర్తి అవగాహన పెంచుకోవాలి. అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, జాగ్రఫీ, పాలిటీ తదితర అంశాలకు ప్రామాణిక పుస్తకాలను ఎంపిక చేసుకుని క్రమపద్ధతిలో చదవాలి. ఒకేసారి ఎక్కువ పుస్తకాలు చదవడం కంటే, పరిమితమైన మంచి పుస్తకాలను పలుమార్లు చదవడం ప్రయోజనకరంగా ఉంటుంది.




**కరెంట్ అఫైర్స్ కీలకం :** పోటీ పరీక్షల్లో వర్తమాన అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే ప్రతిరోజూ నాణ్యమైన వార్తా పత్రికలను చదవడంతో పాటు ముఖ్యమైన అంశాలను నోట్స్ రూపంలో రాసుకోవాలి. గత ఆరు నుంచి ఎనిమిది నెలల జాతీయ, అంతర్జాతీయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పరిణామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వారానికి కనీసం ఒక మాక్ టెస్ట్ రాయడం, గత ప్రశ్నపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షలో సమయ పాలన, కచ్చితత్వం పెరుగుతాయి.

**ఫిజికల్ టెస్టే కీలక మలుపు :** పోలీసు ఎంపిక ప్రక్రియలో శారీరక సామర్థ్య పరీక్షలు అత్యంత కీలకం. రాత పరీక్షకు సిద్ధమవుతున్నప్పుడే ఫిజికల్ ఈవెంట్లపై కూడా సమానంగా దృష్టి పెట్టాలి. ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం కనీసం ఒకటి నుంచి రెండు గంటల పాటు రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి ఈవెంట్లను సాధన చేయాలి. ప్రారంభంలో శరీర సామర్థ్యానికి అనుగుణంగా వ్యాయామం చేస్తూ క్రమంగా వేగం, దూరం, సామర్థ్యాన్ని పెంచుకోవాలి.

**ఆహారం, నిద్ర, క్రమశిక్షణ :** శారీరక శిక్షణతో పాటు సరైన ఆహారం తీసుకోవడం కూడా అవసరం. శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, పండ్లు, పాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పోషకాహారాన్ని తీసుకోవాలి. తగినంత నీరు తాగడంతో పాటు ప్రతిరోజూ సరిపడా నిద్రపోవాలి. విశ్రాంతి లేకుండా అతిగా వ్యాయామం చేయడం వల్ల గాయాల బారిన పడే అవకాశం ఉంటుంది. కాబట్టి శిక్షణ, ఆహారం, విశ్రాంతి మధ్య సమతుల్యత పాటించాలి.

"రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి ఈవెంట్లలో మెరుగైన ప్రతిభ సాధించాలంటే రోజువారీ సాధనే ప్రధాన మార్గం. మైదానంలో నిర్ణీత సమయాన్ని కేటాయించి నిరంతరం ప్రాక్టీస్ చేయాలి. అవసరమైతే నిపుణులు, శిక్షకుల సలహాలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు, పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంటారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలి" – స్వప్న, పీఈటీ

**లక్ష్యం ఒక్కటే :** పోలీసు ఉద్యోగం సాధించాలనే కలను నిజం చేసుకోవాలంటే చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలి. రోజువారీ చదువు, మాక్ టెస్టులు, గ్రౌండ్ ప్రాక్టీస్, సరైన ఆహారం, తగిన విశ్రాంతిని అలవాటుగా మార్చుకోవాలి. క్రమశిక్షణతో నిరంతరం శ్రమిస్తే ఖాకీ యూనిఫామ్ ధరించాలనే కలను సాకారం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రకాష్ గౌడ్ ఫ్యామిలీ వార్

**హైదరాబాద్ :** రాజేంద్రనగర్ రాజకీయం వేడెక్కింది. అధికారం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత వివాహ నిర్ణయాలు కలగలిసి ఒక సంచలనాత్మక పొలిటికల్ డ్రామాకు తెరలేపాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సొంత ఇంట్లోనే ఊహించని సవాలు ఎదురైంది. ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ నేరుగా తండ్రిపైనే తీవ్రస్థాయిలో తిరుగుబాటు బావుటా ఎగరవేసి, మీడియా ముందుకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా అధికార పీఠంపై ఉన్న తండ్రికి, తన ప్రేమ వివాహానికి రక్షణ కోరుతున్న కుమారుడికి నడుమ సాగుతున్న ఈ పోరు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదానికి మూలం సంతోష్ గౌడ్ ప్రేమ వివాహ నిర్ణయమే. రూపా రెడ్డి కుమార్తెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పటి నుంచి కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం వివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, తమకు మద్దతుగా నిలిచిన వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నారని సంతోష్ నేరుగా ఎమ్మెల్యేపైనే సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల మణికొండలోని రూపా రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు ప్రవేశించి సృష్టించిన అలజడి వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హస్తం ఉందని, అంతర్గత ఆస్తి తగాదాలు, మనస్పర్థలే ఈ దాడులకు



కారణమని ఆయన స్పష్టం చేశారు. అధికార వర్గాల ఒత్తిడి, పోలీసుల వైఖరిపై కూడా సంతోష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాణభయంతో అత్యవసరంగా డయల్–100 ద్వారా రక్షణ కోరినప్పటికీ, నార్సింగ్ పోలీసులు స్పందించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి రాజకీయాధికారానికి పోలీసులు తలొగ్గారని, బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. నిజాలు బయటపెట్టినందుకు తమ ప్రాణాలకు మరింత ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అటు బాధితురాలు రూపా రెడ్డి సైతం ఇది ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరుగుతున్న రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. తమను జైలుకు పంపించేందుకు ఎమ్మెల్యే వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ డ్రామాలో ఊహించని మలుపుగా రూపారెడ్డిని పోలీసులు చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడ్డారనే కేసులో అరెస్టు చేయడం స్థానికంగా మరింత ఉత్కంఠను పెంచింది. ఇది పోలీసులపై వచ్చిన ఆరోపణల కవర్–అప్ చర్యనా లేక పాత కేసుల అమలులో భాగమా అనే చర్చ మొదలైంది. మరోవైపు ఈ సంచలన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శైలి వ్యూహాత్మకంగా ఉంది. వాడెవడో తనకు తెలియదని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన సింపుల్ గా కొట్టి పారేశారు. సొంత కుమారుడి గుర్తింపునే ప్రశ్నించేలా వ్యాఖ్యానించడం ద్వారా ఈ వివాదం తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నించారా లేక సరైన సమయంలో పూర్తిస్థాయి సమాధానం చెప్పేందుకు సమయం తీసుకుంటున్నారా అనే కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి రాజేంద్రనగర్ శాసనసభ్యుడి కుటుంబంలో రగులుకున్న ఈ నిప్పు, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. అధికార బలం, కుటుంబ అంతర్గత వివాదాలు, పోలీసు వ్యవస్థ తీరు కలగలిసిన ఈ ఎపిసోడ్ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# 100 ఎకరాల్లో బస్ డిపో

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ పెరుగుతోంది.. ఎక్కడికక్కడే ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు ఏర్పాటు చేసినా సరే ట్రాఫిక్ మాత్రం తగ్గడం లేదు. మెట్రో రైలుతో పాటుగా ఆర్టీసీ ప్రజా రవాణా అందుబాటులో ఉన్నా సరే ట్రాఫిక్ కష్టాలు మాత్రం కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ నగరంలో వాహనాలకు తోడు తెలంగాణలోని ఇతర జిల్లాలతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు హైదరాబాద్‌కు వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీతో పాటుగా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి ఆర్టీసీ బస్సులు నగరానికి రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల కోసంఎంజీబీఎస్, జేబీఎస్ బస్ స్టేషన్‌లు ఉన్నాయి.. అయినా సరే ఒత్తిడి ఏమాత్రం తగ్గడం లేదు. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరో బస్టాండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.. టీజీఎస్‌ఆర్టీసీ 100 ఎకరాల్లో అత్యాధునిక బస్ టెర్మినల్‌ను ప్లాన్ చేసింది. తాజాగా ఈ డిపోకు సంబంధించి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జగద్గిరిగుట్ట దగ్గర బస్ డిపో నిర్మాణం కోసం కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం దగ్గర 100 ఎకరాలు కేటాయించినట్లు నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు గడ్కరీ సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలోని జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు కలిపి రోజూ 404 ట్రిప్పుల వరకు తిరుగుతాయన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ బస్ డిపో, టెర్మినల్ నిర్మాణం కోసం 99 ఏళ్లకు లీజుకు తీసుకోవడానికి హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని




గుర్తించిందన్నారు. కానీ హెచ్‌ఎంటీ అధికారులు.. అంత సుదీర్ఘకాలం స్థలాన్ని లీజుకు ఇవ్వలేమని, 5 ఏళ్లకోసారి చొప్పున గరిష్ఠంగా 20 ఏళ్లకు మాత్రమే ఇస్తామని చెప్పారన్నారు. దీని కోసం ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పగా.. ఆ ప్రతిపాదనకు టీజీఎస్‌ఆర్టీసీ అంగీకరించలేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీకి గాజులరామారం దగ్గర హెచ్‌ఎంటీ భూములకు సమీపంలో 100 ఎకరాలు కేటాయించినట్లు కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు. గాజుల రామారంలో ఏర్పాటు చేయబోయే డిపోలో ఇంటర్ స్టేట్ బస్సు సర్వీసుల కోసం ప్రత్యేకంగా బస్ టెర్మినల్ ప్లాన్ చేశారు. సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్, ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సు కారణంగా ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలు, తెలంగాణలోని ఇతర జిల్లాల నుంచి వచ్చే బస్సులు ఈ డిపోకు వెళ్లనున్నాయి. అప్పుడు ఎలాంటి సమస్య ఉండదని భావిస్తున్నారు

## నేడే ఆఖరు

-మొదటిపేజీ తరువాయి

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈ వ్యవధిలో ఫారం--6 దరఖాస్తు చేసుకున్న వారికి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈఆర్వో) నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తారు. విచారణకు హాజరై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని పుట్టిన తేదీ, నివాస చిరునామాగా చూపించాల్సి ఉంటుంది. ఇన్ని ఇబ్బందులను తప్పించుకోవాలంటే నేడు (సోమవారం) మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బీఎల్‌ఓకు అప్పగించాలి. భవిష్యత్తులో సర్--2026 ఓటర్ల జాబితా పౌరులకు కీలక ఆధారంగా మారనుంది. అక్టోబర్ 19న ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో పేరు రాకుంటే భవిష్యత్తులో చిక్కులు ఎదురయ్యే అవకాశ ఉంది.

**ఆదివారం 19వేల ఫారాలే దరఖాస్తు**

రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుండగా, ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 2,64,30,494 మంది (78.14 శాతం) ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారు. ఆదివారం 19,376 మంది మాత్రమే ఫారాలు సమర్పించారు. చివరి రోజు సోమవారం రాత్రి 12 గంటల వరకు ఫారాలు తీసుకోవాలని బీఎల్‌ఓలకు ఆదేశించినట్లు జీహెచ్‌ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. ఆ తర్వాత ఫారాలు సమర్పించడానికి గడువు ముగియనుంది. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న వారిలో ఇంకా 4,88,532 మంది ఓటర్లు వాటిని పూరించి బీఎల్‌ఓలకు సమర్పించాల్సి ఉంది. ఫారాలు తీసుకోని వారిని సైతం పరిగణలోకి తీసుకుంటే మొత్తం 73,95,954 మంది (21.86 శాతం) ఓటర్లు ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదు.

**వరుస సెలవులతో ఇబ్బందులు**

రెండో శనివారం, ఆదివారం, సోమవారం (బోనాలు) వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో కొన్ని ప్రాంతాల్లో బీఎల్‌ఓలు తమ విధులకు దుమ్మాకొట్టారని రాజకీయ పార్టీల నేతలు ఆరోపించారు. బోనాలు, రంగం సందర్భంగా 9, 10వ తేదీల్లో ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోబోమని బీఎల్‌ఓలు చెప్పినట్టు తమకు అనేక ఫిర్యాదులు అందాయని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం 'ఎక్స్'లో ఆరోపించారు. 'సర్' షెడ్యూల్ ప్రకారం 10వ తేదీ వరకు ఫారాలు స్వీకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## పెద్ది లేడని బాధపడొద్దు.. పెద్దన్నగా నేనున్నా

-మొదటిపేజీ తరువాయి

దుఃఖించారు. విషణ్ణ వదనంతో మౌనంగా ఉండిపోయారు. పెద్ది కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ 'పెద్ది భౌతికంగా మన మధ్య లేకపోయినా ఎలాంటి ఆందోళన చెందొద్దు. ధైర్యం కోల్పోవద్దు. కుటుంబానికి పెద్దదిక్కుగా నేనున్నా. పార్టీ అండగా ఉంటుంది'అని కేసీఆర్ భరోసా ఇచ్చారు. తల్లి అమృతమ్మ, భార్య స్వప్నకు ధైర్యం చెప్పిన ఆయన... పిల్లలు బాగా చదువుకోవాలని ఆశీర్వదించారు.

**ఉద్యమ సహచరుడిని తలచుకొని..**

తెలంగాణ ఉద్యమం..బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి పోషించిన కీలక పాత్రను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి వరంగల్ జిల్లాలో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పెద్ది చేసిన కృషిని, తనతో ఆయనకున్న సుదీర్ఘ ఆత్మీయ అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో, కల్మషం లేని హృదయంతో అందరితో కలిసిపోయే పెద్ది ఇక లేరనే బాధతో కేసీఆర్ కొద్దిసేపు మాటలు రాక మౌనంగా ఉండిపోయారు. పరిస్థితిని గమనించిన పార్టీ ముఖ్య నేతలు ఆయన్ను అనునయించడంతో కొంత తేరుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి కుమారుడు నిదర్శన్‌రెడ్డి, కుమార్తె ధరి?మష్ఠకు రూ.కోటి చొప్పున రూ.2 కోట్ల చెక్కులు, పెద్ది తల్లి అమృతమ్మకు రూ.25 లక్షల చెక్కును అందించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు.

## బోనమెత్తిన పాతబస్తీ

-మొదటిపేజీ తరువాయి

తనయుడు వీరేందర్ గౌడ్ దంపతులు అమ్మవారికి దేవి మహాభిషేకాన్ని నిర్వహించి మొదటి బోనం సమర్పించారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన బోనాల సమర్పణ సాయంత్రం వరకు కొనసాగింది. బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లు పట్టు వస్త్రాలు సమర్పించగా, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బంగారు బోనం సమర్పించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, దానం నాగేందర్, పైడి రాకేష్ రెడ్డి, రాజ్ ఠాకూర్, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆల, సినీ నటులు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, బేబి సినిమా ఫేం వైష్ణవి చైతన్య, దర్శకుడు వంగ సందీప్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయ లక్ష్మీ, బీసీ కమిషన్ సలహాదారుడు వి.హనుమంతరావు, మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, తలసాని సాయికిరణ్ యాదవ్, నగర పోలీస్ కమిషనర్ వీ.సీ.సజ్జనార్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## 80 శాతం తగ్గిన గులాబీ విరాళాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఏడీఆర్ రిపోర్ట్ ప్రకారం.. ఆ పార్టీ ఫండ్స్ ఏకంగా 82 శాతం పడిపోయాయి. గతంలో రూ. 85 కోట్లు పొందిన బీఆర్ఎస్‌కు రూ.15 కోట్లకు పడిపోయింది. మరోవైపు.. ఎంఐఎం పార్టీ కూడా విరాళాలను సున్నాగా ప్రకటించింది. అంతేకాకుండా.. ఈ 2 పార్టీలు తమ విరాళాల నివేదికలను ఎన్నికల కమిషన్‌కు గడువు దాటిన తర్వాతే సమర్పించాయని నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపు 10 ఏళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి అధికారాన్ని కోల్పోయిన తర్వాత తీవ్ర ఆర్థిక ఎదురుదెబ్బ తగిలింది. విరాళాల సమీకరణలో బీఆర్ఎస్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. పొలిటికల్ ఫండింగ్ డిస్‌క్లోజర్స్‌పై 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న బీఆర్ఎస్ విరాళాలు గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 82 శాతం క్షీణించాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 8 మంది దాతల ద్వారా రూ. 85 కోట్ల విరాళాలు పొందిన బీఆర్ఎస్ పార్టీ.. ఇక 2024–25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 4 దాతల ద్వారా రూ. 15 కోట్లు మాత్రమే రాబట్టగలిగింది. దేశవ్యాప్తంగా విశ్లేషించిన ప్రాంతీయ పార్టీలన్నింటిలోనూ అత్యధికంగా నికర రూపంలో రూ. 70 కోట్ల మేర విరాళాలు కోల్పోయిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. గతంలో రద్దైన ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ. 495 కోట్లు రాబట్టి తెలుగు రాష్ట్రాల పార్టీల్లోనే అత్యధిక నిధులు పొందిన పార్టీగా రికార్డు సృష్టించిన బీఆర్ఎస్‌కు.. అధికారం పోయిన తర్వాత విరాళాల ప్రవాహం మందగించడం గమనార్హం. తెలంగాణకు చెందిన మరొక ప్రముఖ ప్రాంతీయ పార్టీ ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎంఐఎం పార్టీ 2024–25 సంవత్సరానికి గాను రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న విరాళాలను సున్నాగా ప్రకటించింది. కాగా.. 2023–24లో ఈ పార్టీ 16 విరాళాల ద్వారా రూ. 9 లక్షలు వచ్చినట్లు వెల్లడించింది. నేషనల్ లెవల్‌లో గత ఏడాది నిధులు ప్రకటించి.. ఈ ఏడాది రూ.20 వేలకు పైబడిన విరాళాలు సున్నాగా చూపిన 3 పార్టీల్లో ఎంఐఎం ఒకటిగా నిలిచింది. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువును పాటించడంలోనూ తెలంగాణ పార్టీలు విఫలం అయ్యాయి. 2023–24లో సరైన సమయానికే విరాళాల వివరాలను ఈసీకి సమర్పించిన బీఆర్ఎస్, ఎంఐఎం.. 2024–25కి సంబంధించి మాత్రం గడువు దాటిన తర్వాతే నివేదికలు ఇచ్చాయి. బీఆర్ఎస్ నిర్ణీత గడువు కంటే 9 రోజులు ఆలస్యంగా రిపోర్ట్ చేయగా.. ఎంఐఎం 28 రోజుల ఆలస్యంగా తన నివేదికను సమర్పించినట్లు ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది.



## సంపాదకీయం

# 'డిజిటల్' భారం సరికాదు!

ప్రారంభమై పదేళ్లు గడిచాక యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ద్వారా సాగే డిజిటల్ లావాదేవీలకు వడ్డింపు మొదలుకాబోతోంది. లోక్సభలో గురువారం గందరగోళం నెలకొన్నప్పుడు, ఎలాంటి చర్చా లేకుండా ఇందుకు సంబంధించిన బిల్లుఆమోదం పొందిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. తక్షణమే వర్తించకపోయినా భవిష్యత్తులో ఎప్పుడైనా యూపీఐ లావాదేవీలపై రుసుము వసూలు చేసేందుకు ఈ బిల్లు అధికారమిస్తోంది. ఫీజంటూ వసూలు చేస్తే రూ. 2,000కు మించిన లావాదేవీలపై, అది కూడా వార్షిక టర్నోవర్ కోటిన్నర మించే వ్యాపారులకే వర్తిస్తుందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. విధించబోయే ఫీజు కూడా ఒక్కో లావాదేవీకి 0.25 శాతం లేదా 0.5 శాతం ఉండొచ్చన్నది మరో మాట. సాధారణ యూపీఐ వినియోగదారులు సాగించే లావాదేవీలన్నీ ఎప్పటిలా యధాతథంగా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దీన్ని విశ్వసించలేం. ఆదాయం పెంచుకునేందుకు అవకాశం ఉన్నప్పుడు ఆ చట్టానికి ముందూ మునుపూ సవరణలు రాబోవని చెప్పలేం. ఆ సంగతలావుంచి తమపై రుద్దే ఈ చార్జీల్ని వ్యాపారులు వినియోగదారుకే బదిలీ చేస్తారు. ఆ అవకాశం లేకుండా తగిన నియంత్రణలు విధిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగలదా? దేశంలో ఆర్థిక సంస్కరణల ఆగమనంతోపాటే పాలకులు కొత్త రాగం అందుకున్నారు. ప్రభుత్వాలు పాలించాలి తప్ప వ్యాపారం చేయడమేమిటన్నదే దాని సారాంశం. ఆ వంకన లక్షలాదిమంది సిబ్బంది పనిచేసే దిగ్గజ పబ్లిక్ రంగ సంస్థలు అనేకం కనుమరుగయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణకు గర్వకారణంగా నిలిచి, ఆసియాలోనే అతిపెద్దదైన నిజాం షుగర్స్ కాస్తా ఆనాటి సీఎం చంద్రబాబు పుణ్యమా అని మూతబడింది. కోట్లాది రూపాయల విలువైన దాని ఆస్తుల్ని కారుచవగ్గా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. నిజాం షుగర్స్ మాదిరిగా మరెన్నో పబ్లిక్ రంగసంస్థలకు తాళాలుపడ్డాయి. వ్యాపారమంటే వదులుకున్నాయిగానీ... ప్రభుత్వాలకు వ్యాపార దృక్పథం పోలేదని యూపీఐ లావాదేవీలపై ఫీజు వసూలు ఆలోచన నిరూపిస్తోంది. యూపీఐ, రూపే వంటివి ఉచిత సేవలు అందించటంవల్ల తమవీసా, మాస్టర్కార్డ్ వగైరా ప్లాట్ఫాంలు ఎదగటంలేదన్న అమెరికా ఆక్రోశమే తాజా నిర్ణయానికి కారణమని కొందరి ఆరోపణ. బ్రెజిల్పై సైతం అమెరికా ఈ మాదిరి ఒత్తిడే తెచ్చినా అది అంగీకరించలేదని కూడా చెబుతున్నారు. వాటి నిజానిజాల సంగతలావుంచి, ప్రభుత్వం చెప్పే కారణాలు మాత్రం ఎప్పటినుంచో వింటున్నవే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ తడిసిమోపెడు భారమవుతున్నదని బ్యాంకులూ, పేమెంట్ ప్రాసెసర్లూ గగ్గోలు పెడుతుండటంవల్ల ఇది తప్పడం లేదట! లావాదేవీల నిర్వహణ భారంలోకొంతమేర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. దాంతోపాటు ఈ లావాదేవీలు పెరిగాకబ్యాంకులు తమ సిబ్బందిని తగ్గించుకోలేదా? ఆమేరకు వాటి ఖర్చు తగ్గలేదా? అదీగాక గత దశాబ్దకాలంలో బ్యాంకింగ్ సేవల చార్జీలు, కనీస మొత్తం ఖాతాలో లేదన్న కారణంతో వసూలు చేసే పెనాల్టీ, పరిమితికి మించిన లావాదేవీలపై చార్జీలు, ఎస్ఎంఎస్సందేశాలకని, డెబిట్ కార్డు నిర్వహణ వ్యయమని బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. ఇవన్నీ చాలకనా ఈ కొత్త ఆలోచనలు! ఈ పదేళ్లలో డిజిటల్ లావాదేవీలు అపారంగా పెరిగాయి. అయినా ఈ పెరుగుదల తగినంతగా లేదని ఆర్థిక నిపుణులంటున్నారు. గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే వగైరాలు వినియోగిస్తున్నవారు వాటిని బ్యాంకింగ్ సేవలుగా చూడటం లేదు... ఆ యాప్లను పర్స్గా పరిగణించి లావాదేవీలు జరుపుకొంటున్నారు. అలవాటు చేసినట్టే చేసి,దాన్నుంచి కూడా ఆదాయం పొందాలనుకోవటం సరికాదు. ప్రస్తుతం దేశంలో డిజిటల్ లావాదేవీల వినియోగదారుల సంఖ్య 50 కోట్లని చెబుతున్నారు. అయితే ఒక వినియోగదారు సగటున చేసే లావాదేవీలు చూస్తే ప్రపంచ స్థాయికన్నా తక్కువే. అలాగే లావాదేవీల్లో 86 శాతం రూ.500, అంతకన్నా తక్కువ మొత్తాలేనని అంటారు. మొదట్లో ఉన్నంత వృద్ధి ఇటీవలి సంవత్సరాల్లో కనబడటం లేదని కూడా అంటున్నారు. ఇదంతా ఏం చెబుతోంది? ఎంతో వెసులుబాటుగా, ఉపయోగకరంగా ఉన్న ఈ లావాదేవీలు మరింత విస్తరించాల్సిన తరుణంలో వాటిని నిరుత్సాహపరిచేలా, జనం మళ్లీ నగదు వైపు మొగ్గేలా చేయటం వింతకాదా? ప్రభుత్వం ఆలోచించాలి.

# కొత్త సైనిక కూటమి



పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కీ ఒక కీలకమైన రక్షణ ఒప్పందం చేసుకున్నాయి. ఈ త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం, వీటిలో ఏ దేశంమీద శత్రువు దాడిచేసినా, తమపై జరిగిన ఉమ్మడి దాడిగానే ఈ దేశాలు పరిగణిస్తాయి. సౌదీ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ యువరాజు మొహ్మద్ బిన్ సల్మాన్, తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ పవిత్ర మక్కా నగరంలో ఈ 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' మీద సంతకాలు చేశారు. పాకిస్థాన్ ఆర్మీచీఫ్ ఆసిం మునీర్ బృందం కూడా షరీఫ్కు తోడుగా అక్కడే ఉంది. తమపై జరిగే ఏ విదేశీ సైనిక దాడినైనా సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ఈ ఒప్పందం సహకరిస్తుందని పాకిస్థాన్ ప్రకటించింది.

ఈ పరిణామాన్ని నిశితంగా గమనిస్తున్నట్టు భారత్ ఓ ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నకాలంలో కుదిరిన ఈ ఒప్పందంలో భాగంగా ఆ మూడుదేశాల మధ్యా ఉమ్మడి సైనిక విన్యాసాలు, రక్షణ దళాల ప్రత్యేక శిక్షణలు, రక్షణ సాంకేతికతల బదిలీ, మరీ ముఖ్యంగా నిఘా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం వంటివి ఉంటాయి. టర్కీ, పాకిస్థాన్లకు యుద్ధంలో ప్రత్యక్ష ప్రమేయం లేకపోయినా, సౌదీ మట్టుకు ఇరాన్ దెబ్బలకు గాయపడుతోంది. ప్రధానంగా సౌదీలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తుంటే, సౌదీ మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాల మీద హౌతీ, హిజ్బుల్లా వంటి ఇరాన్ మిత్రశక్తులు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సౌదీ తన రక్షణ ఛత్రాన్ని విస్తరించాలని నిర్ణయించుకుంది.

చమురు ధనం ఘనంగా ఉన్న సౌదీ, అణుబలం ఉన్న పాకిస్థాన్, అతిపెద్ద ఆధునిక సైనికశక్తి టర్కీ చేతులు కలిపి ఇలా ఉమ్మడి రక్షణకు కట్టుబడ్డారు. గత ఏడాది సెప్టెంబరులో ఖతార్ రాజధాని దోహామీద ఇజ్రాయెల్ దాడి జరిగిన వెంటనే పాకిస్థాన్--సౌదీ ఇదే తరహా రక్షణ ఒప్పందం చేసుకున్నాయి. 'నాటో' టర్కీ చేరికతో ఇప్పుడు దీనిని 'ఇస్లామిక్ నాటో'గా కొందరు విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఒకరిని కొడితే అందరినీ కొట్టినట్టేనంటూ ఆర్టికల్ 5లో నాటో రాసుకుంది. ప్రస్తుతానికి ఈ మక్కా ఒప్పందానికి నాటో లక్షణాలేమీ లేకపోయినా, రాబోయేకాలంలో ఈజిప్ట్, జోర్డాన్ ఇత్యాది గల్ఫ్దేశాలను కూడా చేర్చుకొని వ్యవస్థీకృత ఏర్పాట్లతో ఇది విస్తరిస్తుందన్న ఊహాగానాలు ఈ వ్యాఖ్యకు కారణం కావచ్చు. యుద్ధం నిరవధికంగా సాగుతున్న తరుణంలో, తన భద్రత విషయంలో పూర్తిగా అమెరికాను నమ్ముకొని ఊరుకోవడం సరిపోదని కూడా సౌదీ భావించినట్టుంది. షియా ఆధిపత్య ఇరాన్కు వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన సున్నీ భద్రతా కూటమి ఏర్పడుతోందని కూడా ఈ పరిణామంపై విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పాకిస్థాన్--సౌదీల మధ్య గత ఏడాది కుదిరిన ఒప్పందం అన్నిరకాల రక్షణలూ అంటూ పేర్కొనడం వల్ల అణ్వస్త్రాలు కూడా అందులో అంతర్లీనంగా ఉన్నాయన్న అనుమానం విస్తృతంగా ఉంది. ఇప్పటి త్రైపాక్షిక ఒప్పందం అటువంటి నర్మగర్భమైన ప్రస్తావనలేమీ చేయలేదు. ఒక సుదీర్ఘ ప్రకటన వినా, ఈ ఒప్పందం పూర్తి పాఠం బయటకు తెలియదు కనుక, ఈ భాగస్వామ్యం విస్తృతి ఎంత, ఈ పరస్పర సహకారం ఏయే పరిస్థితుల్లో వర్తిస్తుంది, దాని భౌగోళిక పరిమితులు ఏమిటి ఇత్యాది కీలక విషయాలపై పలు ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. ప్రపంచంలో రక్షణమీద అత్యధికంగా ఖర్చుచేసే దేశాల్లో ఒకటైన సౌదీ అరేబియాకు ఈ కాగితపు ఒప్పందం వల్ల క్షేత్రస్థాయిలో ఎంత భద్రత సమకూరుతుందో తెలియదు కానీ, ఏటా డెబ్బై బిలియన్ డాలర్లకు పైగా రక్షణఖర్చు చేస్తున్న సౌదీని ఇలా ఆదుకొనే పేరిట మిగతా రెండు దేశాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. మరిన్ని అత్యాధునిక ఆయుధాలు అమ్ముకొనేందుకు టర్కీకీ, ఇప్పటికే సైనికసాయం చేస్తూ భారీగా రుణాలు పొందుతున్న పాకిస్థాన్కు మరిన్ని అవకాశాలు దక్కుతాయి. ఇక, చైనా, టర్కీ, సౌదీలతో బలమైన రక్షణ ఒప్పందాలున్న పాకిస్థాన్తో భారతదేశానికి వచ్చిపడే సమస్యలు ఎలా ఉంటాయన్నది ప్రశ్న. ఈ త్రైపాక్షిక ఒప్పందం తక్షణముప్పు కానప్పటికీ, రేపటి రోజుల్లో మరిన్ని చేరికలతో మరింత విస్తరించగల అవకాశాలున్నాయని అంటున్న ఆ కూటమిలో పాకిస్థాన్ చక్రం తిప్పడం నిశితంగా గమనించాల్సిన పరిణామమే.

# ప్రమాదంలో ఆదివాసీ భాషలు



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మనం ఆదివాసీల హక్కులు, అడవులు, జీవన విధానం గురించి మాట్లాడుతుంటాం. కానీ అత్యంత విలువైన వారి వారసత్వమైన మాతృభాష గురించి మాత్రం తక్కువగా ఆలోచిస్తాం. ఒక భాష కేవలం సంభాషణ సాధనం కాదు. అది ఒక జాతి చరిత్ర, సంస్కృతి, జానపద విజ్ఞానం, ప్రకృతి పరిజ్ఞానం, జీవన తత్వాన్ని మోసుకెళ్లే సజీవ సంపద. అందుకే ఒక భాష అంతరించిపోతే, ఆ భాషతో పాటు ఒక ప్రపంచ దృష్టికోణం కూడా శాశ్వతంగా కనుమరుగవుతుంది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా ప్రాంతాల్లో నివసించే కోయల మాతృభాష అయిన 'కోయతూర్' నేడు సవాళ్లను ఎదుర్కొంటోంది. గ్రామాల్లో పెద్దలు ఇప్పటికీ కోయతూర్లో మాట్లాడుతున్నప్పటికీ, కొత్త తరం విద్య, ఉపాధి, పట్టణీకరణ ప్రభావంతో తెలుగు, హిందీ లేదా ఆంగ్ల భాషల వైపు మొగ్గు చూపుతోంది. ఇంట్లోనే మాతృభాష వినిపించని పరిస్థితి ఏర్పడితే, ఆ భాషకు భవిష్యత్తు మరింత సంక్లిష్టమవుతుంది. ఇది కేవలం కోయ భాష సమస్య మాత్రమే కాదు. భారతదేశంలో అనేక ఆదివాసీ భాషలు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. యునెస్కో ప్రమాదంలో ఉన్న భాషల జాబితాలో భారతదేశానికి చెందిన అనేక భాషలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలకు చెందిన కుపియా, గదబ, కొలామి, నాయకి, తోటి భాషా రూపాలు, అలాగే అండమాన్ దీవులలోని గ్రేట్ అండమానీస్, ఓంజీ వంటివారి భాషలు కూడా మాట్లాడేవారి సంఖ్య తగ్గిపోతోంది.

ఆదివాసీ భాషలు అంతరించిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. పట్టణాలకు వలసలు, మాతృభాషలో విద్య లేకపోవడం, ప్రభుత్వ వ్యవహారాల్లో స్థానిక భాషలకు తగిన ప్రాధాన్యం లేకపోవడం, ఉద్యోగ అవకాశాల కోసం ఆధిపత్య భాషలను ఎంచు కోవడం వంటి అంశాలు కలిసి ఈ పరిస్థితిని తీసుకొచ్చాయి. భాషను కోల్పోవడం అనేది ఒక్కసారిగా జరిగే సంఘటన కాదు; ప్రతి తరం కొద్దికొద్దిగా దూరమవుతూ చివ రకు ఆ భాష మాట్లాడేవారు లేకుండా పోతారు. "మాకు వీలై నంతలో భాషను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్ప పూవుతో చాక్లెట్లు, లడ్డూలు చేస్తున్నాం. ఈ ఉత్పత్తులకు 'పుంగార' అనే పేరు పెట్టాము. పుంగార్ అంటే మా కోయ భాషలో పువ్వు అని అర్థం" అని చెప్పారు భద్రాచలంకు చెందిన స్వయం సహాయక సంఘ మహిళ సమ్మక్క.

ఆదివాసీ పిల్లలకు మంచి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంత అవసరమో, అంతే అవసరం వారిలో మాతృభాషపై గౌరవాన్ని పెంపొందించడం. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలు నేర్చుకోవడం తప్పు కాదు. కానీ వాటిని నేర్చుకునే క్రమంలో వారి భాషను మరచిపోవడం మాత్రం ఒక సాంస్కృతిక నష్టంగా మిగిలిపోతుంది.

ప్రభుత్వాలు ఆదివాసీ ప్రాంతాల్లో మాతృభాష ఆధారిత ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం, వారి భాషలో పాఠ్యపుస్తకాలు, నిఘంటువులు, డిజిటల్ కంటెంట్ రూపొందించడం, భాష తెలిసిన ఉపాధ్యాయులను నియమించడం, జానపద గేయాలు, కథలు, సామెతలను డిజిటల్ రూపంలో భద్రపరచడం వంటి చర్యలు చేపట్టాలి.

2020లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన దివ్య దేవరాజన్ అక్కడి గోండుల సమస్యలు తెలుసుకోవడానికి స్వయంగా ఒక ట్యూటర్ని నియమించుకొని గోండు భాషను నేర్చుకున్నారు. ఆదివాసీ గూడేల్లో వారి అరుగుల మీద కూర్చొని వారి భాషలోనే ఆమె మాట్లాడుతున్నప్పుడు వారంతా వారి కష్టాలన్నీ ధైర్యంగా చెప్పుకునేవారు. దివ్య లాంటి అధికారులు ఆదివాసీ ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం ఉంది. భాషను కాపాడటం అంటే ఒక భాషను మాత్రమే కాదు, ఒక జాతి చరిత్రను, ప్రకృతితో ముడిపడిన జీవన తత్వాన్ని, వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటమే. భాష బతికితేనే జాతి బతుకుతుంది.

## సంస్కరణలు కాదు ప్రత్యామ్నాయం కావాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా భారత విద్యార్థి ఉద్యమానికి ఒక ముఖ్యమైన రాజకీయ విజయం. అయితే ఆయన రాజీనామా లేఖలో ఒక పెద్ద వైరుధ్యం కనిపిస్తున్నది. పరిపాలనా వైఫల్యాన్ని అంగీకరించిన చర్యగా కాకుండా, విద్యార్థుల ప్రయోజనాల కోసం, దేశ ఐక్యతను కాపాడేందుకు తీసుకున్న రాజకీయ, నైతిక నిర్ణయంగా తన రాజీనామాను చిత్రీకరించారు. అంటే బాధ్యతను అంగీకరించే బదులు, తాను బాధితుడిననే భావనను ముందుకు తెచ్చారు. ఇపుడు సమస్య ఒక మంత్రి గురించో, ఒక ప్రశ్నాపత్రం లీక్ గురించో కాదు. మన విద్యావ్యవస్థ క్రమంగా కేంద్రీకృతమై, వ్యాపారీకరణ చెంది, విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని మోపే విధంగా మారిపోయిందనే విషయాన్ని విద్యార్థి ఉద్యమం ఎత్తిచూపుతున్నది ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి టాస్క్ఫోర్స్ను ఏర్పాటు చేసింది. డిజిటల్ పరీక్షలను మరింత భద్రంగా నిర్వహించడం, ప్రశ్నాపత్రాల లీకులను అరికట్టడం దీని లక్ష్యం. అయితే, సాంకేతిక భద్రతను మెరుగుపరచడం అవసరమే. కానీ ఇవి పైపై సంస్కరణలు మాత్రమే, సమస్య మూలాలను ఏమాత్రం పరిష్కరించలేవు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం కొన్నేండ్లుగా చేస్తున్న వాదనను తెలుసుకోవాలి. నీట్ విధానం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అన్యాయం చేస్తుందని వాదిస్తున్నది. పన్నెండో తరగతి విద్యను పక్కనబెట్టి, ఒకే పరీక్ష ఆధారంగా వైద్య విద్యలో ప్రవేశాలు ఇవ్వడం విద్యలో సమాన అవకాశాల సూత్రానికి విరుద్ధమని పేర్కొంటున్నది. జస్టిస్ ఏకే రాజన్ కమిటీ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పింది. దేశమంతటా ప్రవేశాలను ఒకే సంస్థ నియంత్రించినపుడు, ఒక చిన్న సాంకేతిక లోపం, ఒక ప్రశ్నాపత్రం లీక్ లేదా ఒక పరిపాలనా పొరపాటు కూడా జాతీయ స్థాయి సంక్షోభంగా మారుతుంది. అధిక కేంద్రీకరణ ప్రమాదాలను తగ్గించలేదు. వాటిని మరింత పెంచుతుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏర్పాటైనపుడే ప్రగతిశీల విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇదే హెచ్చరించాయి. అన్ని పరీక్షలను ఒకే సంస్థ చేతిలో పెట్టడం వల్ల సమాఖ్య వ్యవస్థ బలహీనపడుతుందని, మొత్తం ప్రవేశ ప్రక్రియ వ్యవస్థాగత వైఫల్యాలకు గురవుతుందని వారు స్పష్టం చేశారు. ఇపుడు వారి హెచ్చరికలు నిజమయ్యాయని స్పష్టంగా తెలుస్తున్నది. ఈ సంక్షోభాన్ని జాతీయ విద్యావిధానం 2020 తర్వాత విద్యలో జరిగిన విస్తృత మార్పుల నుంచి వేరుచేసి చూడలేం. ఇటీవల వచ్చిన విశ్లేషణలు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. పరీక్షల కేంద్రీకరణ, కంప్యూటర్ ఆధారిత పరీక్షలు, బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి తగ్గించడం వంటి చర్యలు విద్యలో వైవిధ్యం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ, ప్రామాణీకరణ, అధికార కేంద్రీకరణను పెంచుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ కొత్త టాస్క్ఫోర్స్ లక్ష్యాలు పూర్తిగా విస్మరించిన మరో ముఖ్యమైన అంశం కోచింగ్ పరిశ్రమ. ప్రపంచంలోనే అతిపెద్ద కోచింగ్ మార్కెట్లలో భారత్ ఒకటి. ఇపుడు విజయం కేవలం ప్రతిభపై మాత్రమే ఆధారపడడం లేదు. ఖరీదైన కోచింగ్ను పొందే ఆర్థిక స్థోమతపై కూడా ఆధారపడుతున్నది. అనేక నగరాలు కోచింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. కేంద్ర ప్రభుత్వం రూపొందించే కొత్త టాస్క్ఫోర్స్పై సందేహాలు కలుగడానికి మరో కారణం కూడా ఉన్నది. 2024లో జరిగిన నీట్ వివాదాల తర్వాత ప్రభుత్వం రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ పరీక్షల నిర్వహణ, పారదర్శకత, జవాబుదారీతనం వంటి అంశాలపై అనేక సూచనలు చేసింది. కానీ వాటిలో చాలావరకు అమలు కాలేదు. అందువల్ల సమస్య కమిటీల కొరత కాదు. రాజకీయ సంకల్పం లేకపోవడమే అసలు సమస్య. గత కమిటీ సూచనలను అమలు చేయకుండా మరో కమిటీ వేయడమంటే ప్రజల ఆగ్రహాన్ని తాత్కాలికంగా చల్లార్చే ప్రయత్నంగానే కనిపిస్తున్నది. భారతదేశానికి డిజిటల్ సంస్కరణలు మాత్రమే సరిపోవు. పరీక్షల కేంద్రీకరణను తగ్గించాలి. రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాలకు తగిన పాత్రను తిరిగి ఇవ్వాలి.

అగ్నిధార

# మారుపేర్ల సమస్యలపై కార్మికుల నిరసన దీక్షకు సంధ్యారాణి మద్దతు.




**అగ్నిధార న్యూస్**

గోదావరిఖని ఆగస్టు09 సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న విజిలెన్స్ పెండింగ్ కేసులు, మారుపేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరసన దీక్షకు బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. సింగరేణి కోసం తరతరాలుగా ప్రాణాలను పణంగా పెట్టి, చెమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు తమ పేర్లలో మార్పులు, సవరణలు చేసుకునే కనీస హక్కు, గుర్తింపు కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు.మారుపేరు అనేది సహజమైన విషయం. దానిని సరిచేయడానికి అన్ని శాఖల్లో, అన్ని రంగాల్లో నిర్దిష్టమైన ప్రొసీజర్లు ఉన్నాయి. సాదాసీదా కార్మికులమని మా విషయంలోనే ఎందుకు ఇంత నిర్లక్ష్యం?" అని ఆమె ప్రశ్నించారు.కార్మికులు వేల కోట్ల బోనస్‌లు కానీ, అర్థం పర్థం లేని డిమాండ్లు కానీ చేయడం లేదని, తమ పేర్లలో ఉన్న సమస్యలను సరిచేసి, తమకు రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు అందించాలని మాత్రమే కోరుతున్నారని తెలిపారు."మా పేర్లను సరిచేయడం కూడా మాకు అందని ద్రాక్షలా మిగిలిపోవడం ఎందుకు? పేర్లలోని సమస్యల కారణంగా మా శ్రమకు రావాల్సిన ప్రయోజనాలను పొందలేకపోతున్నాం. ఇది మా హక్కు, ఎవరి దయ కాదు" అని కందుల సంధ్యారాణి అన్నారు.ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయని, సింగరేణి కార్మికులను ఓట్ల కోసం ఉపయోగించుకోవడం కాకుండా వారి వాస్తవ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యంపై ఉందన్నారు. దేశంలో సింగరేణి గొప్పతనాన్ని చెప్పుకునే పాలకులు, సింగరేణి కార్మికుల చిన్న సమస్యలను పరిష్కరించడానికి కూడా సమయం కేటాయించకపోవడం విచారకరమనిఅన్నారు."మా పేర్లను సరిచేయడం అంటే కేవలం రికార్డుల్లో మార్పు చేయడం కాదు,మా గౌరవాన్ని, మా హక్కులను కాపాడటం. మేము అడుగుతున్నది న్యాయం మాత్రమే. కార్మికులకు రావాల్సిన హక్కులు అందే వరకు వారి పోరాటానికి బీజేపీ అండగా ఉంటుంది" అని కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు. విజిలెన్స్ కేసులను కూడా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హత ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం వెంటనే చర్చలు జరిపి, పరిష్కారం చూపాలని.కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అవసరమైతే,ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, కార్మికుల తరపున బీజేపీ పోరాడుతుందని కందుల సంధ్యారాణి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు అపర్ణ,బిఎంఎస్ నాయకులు సత్యనారాయణ, నరసన్న, భరత్,నరసింహారెడ్డి, మహేందర్,రాజ్ కుమార్ చారి,నరేష్ ,గంగరాజు , జూపూడి అమరేశ్వర్, కటికనేని రఘునాథ్,బాలు, శంకర్, తిరుమల, రాజయ్య,రాజు, తిరుపతి,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కులను కాపాడాలి

**భూమి, అడవి, నీటిపై హక్కులు అమలు చేయాలి**
**ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివాసీ సదస్సు**

**అగ్నిధార న్యూస్,( అంతర్గాం):**



ఆదివాసీల భూమి, అడవి, నీటిపై హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిరక్షించాలని అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జాతీయ కమిటీ పిలుపు మేరకు అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామంలో ఆదివాసీ ప్రజలతో సదస్సు నిర్వహించారు.ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ మాట్లాడుతూ తరతరాలుగా అడవులు, కొండలు, నదులు, ప్రకృతి వనరులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలకు గిరిజన చట్టాలు, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తూ సంప్రదాయ జీవన విధానాన్ని కొనసాగిస్తున్న ఆదివాసీలు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అభివృద్ధి పేరుతో అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులపై ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సదస్సులో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పి.నంబయ్య, ఐ.రాజేశం, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు ఊరటి రమేష్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు పైడిపల్లి రమేష్, పెద్దంపేట్ వార్డు సభ్యుడు మాలం తిరుపతి, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు ఆరుమల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలి

**చేవెళ్ల డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి**
**ఎస్సీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచాలి**
**: బొమ్మెర శ్రీనివాస్**

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):**



ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎస్సీ కులాలకు స్థానిక ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఎస్సీ కులాల హక్కుల పోరాట జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ జనాభా పెరిగిందని, పెరిగిన జనాభా ప్రాతిపదికన ఎస్సీల రిజర్వేషన్‌ను 20 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎస్సీ కులాలకు ప్రత్యేకంగా స్థానిక రిజర్వేషన్ కల్పించి, వారి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

**అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి**

ఎస్సీ యువతకు ఆశలు కల్పించిన అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిందని బొమ్మెర శ్రీనివాస్ విమర్శించారు. యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాలు కల్పించాలని కోరారు.

చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గాల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎస్సీ కులాల అధ్యక్షుడు బైరి వెంకటేష్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, జాడ నాగరావు, భరత్ వాంగ్మూరే, దుర్గం కాంతారావు, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అడవికి దూరం చేసే విధానాలను అడ్డుకోవాలి

**జల్--జంగల్--జమీన్‌పై హక్కులు కాపాడాలి**
**అర్హులైన ప్రతి కుటుంబానికి అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలి**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**



ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో ఆదివాసీ దినోత్సవ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఆదివాసీ సమాజం భూమి, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు వంటి సమస్యలను ఎదుర్కొంటోందన్నారు. అభివృద్ధి పేరుతో గనులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం ఆదివాసీల భూములను తీసుకోవడంతో అనేక కుటుంబాలు జీవనాధారాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అటవీ హక్కుల చట్టం--2006ను సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి వ్యక్తిగత, సామూహిక అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారుల సమస్యలను పరిష్కరించి వారి సాగు భూములకు హక్కులు కల్పించాలని కోరారు. ఆదివాసీల అనుమతి, గ్రామసభల నిర్ణయాలను పక్కన పెట్టి వారి భూములను ఇతర అవసరాలకు బదలాయించకూడదన్నారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన ప్రభుత్వ విద్య, హాస్టళ్లు, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని, ఆదివాసీ యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించారు. గనులు, ప్రాజెక్టులు, పరిశ్రమల వల్ల నిర్వాసితులయ్యే ఆదివాసీలకు న్యాయమైన పరిహారం, భూమి, పునరావాసం, ఉపాధి కల్పించిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.జల్--జంగల్--జమీన్‌పై హక్కులను కాపాడాలని, అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలని, పోడు సాగుదారులపై వేధింపులు, అక్రమ కేసులు నిలిపివేయాలని, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం ఐక్యంగా నిలిచి జల్--జంగల్--జమీన్‌ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాధ, కలవల రాయమల్లు, బత్తుల రాజన్న, శనగరపు రామస్వామి, సునీత, ఉడిగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగీతం గ్రామంలో ఘనంగా పోచమ్మతల్లికి బోనాల మహోత్సవం



సంగారెడ్డి జిల్లా మండలం రాయికోడ్ సింగీతం గ్రామంలో ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ,ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు, అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పోచమ్మ తల్లికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

## అస్తిత్వం కోల్పోతున్న ఆదివాసీ గూడాలు



**ఏజెన్సీ ప్రాంతాల్లో కానరాని కనీస సౌకర్యాలు**
**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి**

**అగ్ని ధార న్యూస్ ,(తాండూరు):**

అభివృద్ధి పేరుతో ఆదివాసీలను అడవులకు దూరం చేయడంతో వారి గూడాలు, సంస్కృతి, సంప్రదాయాలు అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉందని సీపీఎం తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తాండూరు మండలం నర్సాపూర్‌లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఆదివాసీల జీవన విధానం అడవితో ముడిపడి ఉందని, ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలతో కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా జరుగుతున్న పరిణామాలు గిరిజనుల జీవనంపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నేటికీ విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం కాకుండా గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాలు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అంతకుముందు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం తాండూరు మండల అధ్యక్షుడు ఆత్రం బాదిరావు జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ ప్రాంతాల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు గిరిజనులను ఐక్యం చేసి ఉద్యమాలు చేపడతామని సంఘం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో కురిసింగ బీదర్, తూరం జంగు, కోట్నాక శ్యామ్‌రావు, దూరం జలపత్, సోయం జంగు, సోయం పర్వతిరావు, కోట్నాక రాజేష్, కోరింగ సాయి, దూరం ప్రమీల, కురిసింగ జంగుబాయి, తోయా ఈశ్వరి, సామల అర్జున్‌బాయి, సోయా సంతోష్, తూరం కాసుబాయి, కురిసింగ బొజ్జల, కేంద్రం కవిత తదితర ఆదివాసీలు పాల్గొన్నారు.

## సేవకు హద్దుల్లేవు

**పక్షవాతంతో మంచానికే పరిమితమైన వ్యక్తికి రూ.10 వేల ఆర్థిక సాయం**
**కుటుంబానికి అండగా నిలిచిన శ్రీ సీతారామ సేవా సమితి, స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక**

**అగ్నిధార న్యూస్ ,(మంథని):**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే లక్ష్యంగా శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు, రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా మంథని మండలం విలోచనవరం గ్రామానికి చెందిన కొండ రవికి ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.కొండ రవికి ఏడేళ్ల క్రితం పక్షవాతం రావడంతో మెదడులోని నరాలు చచ్చుబడిపోయి మంచానికే పరిమితమయ్యారు. రోజువారీ పనులు సైతం చేసుకోలేని పరిస్థితిలో చిన్నపిల్లాడిలా కుటుంబ సభ్యులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆయనకు తల్లి, భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ పోషణ భారంగా మారడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సేవా సంస్థల ప్రతినిధులు స్పందించారు.

శ్రీ సీతారామ సేవా సమితి తరపున రూ.5 వేలు, రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మరో రూ.5 వేలు కలిపి మొత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కొండ రవి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

**దాతలు ముందుకు రావాలి**

కొండ రవి కుటుంబ పరిస్థితిని చూసి దయాహృదయం ఉన్న దాతలు ముందుకు వచ్చి తమవంతు సహాయం అందించాలని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కోరారు. చిన్న కుటుంబానికి అండగా నిలిచి కొంత భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడమే మానవత్వానికి నిజమైన నిర్వచనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, గాదం సరితా లక్ష్మి, కొండ రమాదేవి, కంపెల సుశీల, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు.

# అస్తిత్వం కోల్పోతున్న ఆదివాసీ గూడాలు

**కనీస సౌకర్యాలకూ నోచుకోని గిరిజన గ్రామాలు**
**విద్య, వైద్యం, రహదారులు, తాగునీటికి దూరంగా ఆదివాసీలు**
**ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి**

అగ్నిధార న్యూస్,(తాండూర్):

అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసం, ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలతో ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వం ప్రమాదంలో పడుతున్నాయని సీపీఎం తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నేటికీ కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం బాదిరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాగం రాజారాం మాట్లాడుతూ.. ఆదివాసీల జీవన విధానం అడవితో విడదీయరాని సంబంధం కలిగి ఉందన్నారు. అడవిని ఆధారంగా చేసుకుని తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీలను అభివృద్ధి పేరుతో అడవులకు దూరం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్న కార్యకలాపాలతో గిరిజన గూడాలు తమ అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

### కనీస సౌకర్యాలూ కరవే

ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో నేటికీ విద్య, వైద్యం,



రహదారులు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని రాజారాం తెలిపారు. వర్షాకాలంలో రహదారులు అధ్వానంగా మారడంతో అత్యవసర వైద్యం కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యా సౌకర్యాల కొరతతో గిరిజన విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రతి ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నప్పటికీ, ఆదివాసీ గ్రామాల మౌలిక సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ఉత్సవాలకే పరిమితం కాకుండా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు.

### హక్కులు, సంస్కృతికి రక్షణ కల్పించాలి

ఆదివాసీల హక్కులు, వారి సంస్కృతి, సంప్రదాయాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 1982 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి వర్కింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించిందని, ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అంతర్జాతీయ స్థాయిలో చర్యలు అవసరమని గుర్తించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీల అభివృద్ధి, సంరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆదివాసీల భూమి, అడవి, జీవనాధారాలను కాపాడటంతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే చర్యలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

### సమస్యల పరిష్కారానికి పోరాటాలు

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామని నాయకులు తెలిపారు. గిరిజన ప్రాంతాల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆదివాసీలను ఐక్యం చేసి హక్కుల సాధన కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో కురిసింగ బీదర్, తూరం జంగు, కోట్నాక శ్యామ్‌రావు, దూరం జలపత్, సోయం జంగు, సోయం పర్వతిరావు, కోట్నాక రాజేష్, కోరింగ సాయి, దూరం ప్రమీల, కురిసింగ జంగుబాయి, తోయా ఈశ్వరి, సామల అర్జున్‌బాయి, సోయా సంతోష్, తూరం కాసుబాయి, కురిసింగ బొజ్జల, కేంద్రం కవితతో పాటు పలువురు ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తితో జన్మదిన వేడుకలు

**పండ్లతో ఫ్రూట్ కటింగ్.. మొక్కల పంపిణీ**
**నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల సాయం**
**సమాజం నాకు ఏమిచ్చిందని కాదు.. నేను సమాజానికి ఏమిచ్చానన్నదే ముఖ్యం**

అగ్ని ధార న్యూస్,(రామగుండం):

సేవా కార్యక్రమాలకు అంకితమై సామాజిక పరివర్తన కోసం కృషి చేస్తున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు రామగుండంలోని సమతా గ్రంథాలయంలో ఘనంగా జరిగాయి. వివిధ కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొని నగేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బెక్కం నిఖిల్‌సాయి దంపతులు నగేష్‌తో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమతా సైనిక్ దళ్ రామగుండం ఇన్‌చార్జి గన్నా మహేష్ ఆధ్వర్యంలో నగేష్‌ను శాలువాతో సత్కరించారు. భుస్వాక రామచందర్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న తదితరులు పాల్గొని ఆయన సేవలను అభినందించారు.

### పండ్లతో ఫ్రూట్ కటింగ్

శ్రీ సీతారామ సేవా సమితి, రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక మహిళా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నగేష్‌ను శాలువాతో సత్కరించి




పూలమొక్కను అందజేశారు. కేక్‌కు బదులుగా పండ్లతో ఫ్రూట్ కటింగ్ నిర్వహించడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ.. సహజసిద్ధమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా సేవలో నగేష్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

### పుట్టినరోజు కానుకగా సాయం

తన జన్మదిన సందర్భంగా రామగుండానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేయనున్నట్లు డా. దుర్గం నగేష్ ప్రకటించారు. పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత ఆనందానికే పరిమితం చేయకుండా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం చేస్తున్నట్లు తెలిపారు.

### ఆపదలో ఆదుకున్నవారికి కృతజ్ఞతలు

రెండేళ్ల క్రితం రైలు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు తనను ఆదుకున్న ప్రతి ఒక్కరికీ నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జమ్మికుంటకు చెందిన బండారి శివశంకర్ అర్ధరాత్రి తక్షణమే స్పందించి ఆస్పత్రికి తరలించారని గుర్తుచేశారు. తన సతీమణి, తల్లిదండ్రులు, సోదరీసోదరులు, మిత్రులు, ఆత్మీయులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అందించిన సహాయాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. దకార్యక్రమాల్లో సమతా గ్రంథాలయం చైర్మన్, నిర్వాహకురాలు దుర్గం ప్రమీల టీచర్, శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, రమ, సమతా సైనిక దళ్ సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం వెంకట నర్సయ్య, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతికుమార్, రామటేంకి విశ్వనాథ్ ప్రతాప్, గన్నా మహేష్, బెక్కం నిఖిల్‌సాయి, హరక్షీత్ తదితరులు, స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నీ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసబాల్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మల శ్రీకాంత్ రెడ్డి హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం మాజీ బృంగి సర్పంచ్ ఆనంద్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బీస బాల్ రాజు మాట్లాడుతూ, నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ మంచి వేదిక అని అన్నారు. అదే విధంగా కల్వకుర్తి మండలం, పట్టణంలో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లో కి తీసుకెళ్తామని కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, కల్వకుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ, జిల్లెల ఉప సర్పంచ్ రవి,యువజన కాంగ్రెస్ నాయకులు జమ్ముల శ్రీకాంత్, దున్న భాస్కర్, విజయ్ భాస్కర్, పకృద్దీన్ , శివ,ఎముక శ్రీహరి, కుర్మయ్య, బంగారయ్య, తదితరులు ఉన్నారు.

## కాసు సీతమ్మ మరణం బాధాకరం..



**శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుకికి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి సీతమ్మ గత వారం రోజుల క్రితం వృద్యాపం తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రామ కృష్ణాపురంలో కాసు శ్రీనివాస్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కీ.శే సీతమ్మ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు,మాతృమూర్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.శ్రీనివాస్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కీ.శే సీతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,సీనియర్ నాయకులు బాల్ రెడ్డి , సంజీవరెడ్డి,జగన్ రెడ్డి, అంజిరెడ్డి,శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్,శ్రీరాములు,నరేందర్ గౌడ్, బచ్చుపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు

## మారుతున్న జాబ్ మార్కెట్.. వాళ్లకే ఉద్యోగాలు!

ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్‌లో ఊహకందని మార్పులు జరుగుతున్నాయి. కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. ఏఐ.. ఆటోమేషన్ వల్ల చాలా పనులు సులభంగా మారుతున్నాయి. కాబట్టి.. భవిష్యత్తులో ఉద్యోగం పొందడానికి కేవలం అనుభవం మాత్రమే సరిపోదు. కొత్త విషయాలను త్వరగా నేర్చుకునే సామర్థ్యం కూడా చాలా ముఖ్యం. ఎక్కువ అనుభవం ఉన్న వ్యక్తి కంటే.. కొత్త విషయాలను త్వరగా నేర్చుకునే వ్యక్తులకే ఎక్కువ ఉద్యోగావకాశాలు లభిస్తాయని విద్యావేత్త, రచయిత ప్రశాంత్ కిరాడ్ పేర్కొన్నారు. దీనికి కారణం.. స్కిల్స్ ఎప్పటికప్పుడు మారుతుండటమే అని వెల్లడించారు. కాబట్టి ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం చాలా అవసరం అని ఆయన అన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన లక్ష్మి భాయ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎల్లికట్ట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఎల్లికట్ట ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా ఎల్లికట్ట గ్రామంలో మృతి చెందిన మృతురాలు లక్ష్మీబాయి కి తమ ఫౌండేషన్ ద్వారా 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యకల భీమయ్య,ఉపసర్పంచ్ బలగం కేశవులు , కంఠం రవి, శాంతి రెడ్డి, టైలర్ ఆంజనేయులు, జంగిలి, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి,రమేష్, జైపాల్ రెడ్డి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామనికి చెందిన టేకురి చంద్రయ్య అనారోగ్యశితో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయాన్నీ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగరావుపల్లి గ్రామ సర్పంచ్. కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ పూలమాల వేసి నివాళు లు అర్పించారు మృతుని కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిచడం జరిగింది అలాగే గ్రామ ఉప సర్పంచ్ భూత్కూరి వెంకట్ రెడ్డి 2000 అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ భూత్కూరి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు బొచ్చుపల్లి శేఖర్, టేకురి శివలింగం, టేకురి సుమన్, మరియు గ్రామ నాయకులు బొచ్చుపల్లి రాములు, చంద్రయ్య, వెంకటయ్య, కిష్టయ్య, రాజేష్, రబ్బానీ, రాములు, నర్సింహా, శ్రీకాంత్, కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన మొందేళ్ల యేసయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు అందజేశారు.అనంతరం గ్రామానికి చెందిన సలేశ్వరం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో, శ్రీ ఆంజ నేయస్వామి ఆలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి, సభ్యులు రవీందర్, సాగర్ ,పెద్దలు మొందేళ్ల జంగయ్య, నాయకులు రమేష్, కృష్ణయ్య, అశోక్, శ్రీశైలం, మల్లేష్, అంజిబాబు, మౌలాలి, రాములు, అంజయ్య, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.:నాన

## వార్డు సభ్యురాలు అంత్యక్రియలకు 20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ ,

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని జూలపల్లి 8వ వార్డుకు చెందిన పాల్లావత్ ఉనెమ్మ గుండె పోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఆమె అంత్యక్రియలకు అండగా నిలిచేందుకు గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ డిప్యూటీ సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ వార్డు సభ్యులు, 20,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ మొత్తాన్ని మృతురాలి భర్త లస్కర్ నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, యువత మాట్లాడుతూ ఉనెమ్మ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు సర్పంచ్, ఉప సర్పంచ్ సర్పంచ్, వార్డు సభ్యులు, యువత చేసిన సహాయాన్ని అభినందించారు.

## వెల్దండలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు




**జెండా ఆవిష్కరించిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భరత్ గౌడ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్, ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ అనంతరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువకులు కృషి చేయాలని కోరారు. పార్టీలో యువతకు సముచితస్థానం కల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో,సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్,,ఉప సర్పంచ్ శీను, బాధపెల్లి మల్లయ్య వెల్దండ టౌన్ అధ్యక్షుడు, వెల్దండ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిలి ఆనంద్, గోసుల కొండయ్య వార్డు నెంబర్, కాషారపు వెంకటయ్య, తారా సింగ్, దుర్గయ్య, దూల చంద్రశేఖర్ చుక్కనపెల్లి అధ్యక్షుడు, రేవెల్లి రాజు, రచూరు గ్రామ అధ్యక్షుడు సతీష్, బొక్కల చంద్రశేఖర్, మట్ట శివ గౌడ్,ఎండి సమీర్, ఈదులపెల్లి శ్రీనివాస్, పుట్ట శివ, డేవిడ్, దార చిన్న, మాడుగుల రమేష్, గుద్దటి అశోక్, తదితరులు పాల్గొన్నారు

## గల్ఫ్ పరిణామాలు కీలకం.. మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గినట్టే తగ్గి పెరుగుతున్నా యి. ఈ క్రమంలోనే పడుతూ.. లేస్తూ.. అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 404.53 పాయింట్లు లేదా 0.51 శాతం పెరిగి 78,499.17 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 187.05 పాయింట్లు లేదా 0.76 శాతం అందుకొని 24,570.65 దగ్గర స్థిరపడింది. ఈ నేపథ్యంలో హొర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రవాణా, అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు ఈ వారం కీలకమని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అలాగే ఏప్రిల్–జూన్ ఆర్థిక ఫలితాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ మార్కెట్ల తీరుతెన్నులు, ఎల్ నినో సంబంధిత సమాచారం సైతం ప్రధానమే. కాగా, బ్యాంకింగ్, ఆటో, ఆయిల్ షేర్లలో సెల్లింగ్ ప్రెషర్‌కు అవకాశాలున్నాయని చెప్పవచ్చు. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,200 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట.

# ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా కమిటీ ఎన్నిక

.ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:
.టి పి సి సి నాయకులు , జననేత పెర్క శ్యామ్...

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి





పెద్దపల్లి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు భూమాల చంద్రన్న ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్లు, (క్షేత్ర సహాయకులు) నూతన జిల్లా కమిటీ ఎన్నిక కార్యక్రమం ఆదివారం పెద్దపల్లి వైట్ హౌస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ నాయకులు, జననేత పెర్క శ్యామ్ హాజరయ్యారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అబ్జర్వర్, జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల ప్రసాద్ , ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సత్తీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వేల్పుల మల్లయ్య, గౌరవ అధ్యక్షులుగా భూమల చంద్రన్న, ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గడ్డం శారద, ఎంజాల సత్తీష్, రాజ్‌కుమార్, సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా గంగాధర్, గిరిరాజ్, మామిడిపల్లి సాగర్, ఏదుల రవి, ముఖ్య సలహాదారులుగా రెడ్డినావి, భూపయ్య రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్లు రాష్ట్రంలో తక్కువ వేతనాలతో పనిచేస్తూ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి వేతనాల పెంపుతో పాటు ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

**నూతన కమిటీ సభ్యులకు సన్మానం**

నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వేల్పుల మల్లయ్య ని జననేత పెర్క శ్యామ్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు భూమాల చంద్రన్నని కూడా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం మరింత బాధ్యతతో పనిచేయాలని పెర్క శ్యామ్ ఆకాంక్షించారు. ఐఎన్‌టీయూసీ నాయకత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్ల హక్కుల కోసం ఐక్యంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షులుగా పనిచేసి సంఘానికి విశేష సేవలందించిన అల్వాల ప్రసాద్ ని వారి సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం మడగ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన అల్వాల ప్రసాద్ కి పెర్క శ్యామ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు, నూతన కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన రేఖ్యతాండ సర్పంచ్.



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కడ్తల్ మండలం రేఖ్యతాం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చేరిన వారిలో సర్పంచ్ శ్రీమతి పాత్లావత్ లక్ష్మి శ్రీధర్ వార్డు సభ్యులు లలిత, శ్రీను, ఎస్. విజయ, కృష్ణ లు కాంగ్రెస్ లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ కాండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. కొత్తగా చేరిన నాయకులు పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీను, గంగులు, సోమ్లా, దాస్య, రమేష్, రవి, గణేష్, నరేష్, పాండు, కిరణ్, వాసు, హరి, వినోద్, పవన్, శ్రీధర్, మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం బోనాల ఉత్సవాలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మండల ముఖ్య నాయకులు పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ తో కలిసి సైదాబాదులోని ఆలయంలో బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల పాడి పంటలతో చల్లగా ఉండాలని ప్రార్థించారు.

## జీతాలు ఇవ్వకుంటే చీపుర్లతో సచివాలయాన్ని ముట్టడిస్తాం

**స్వీపర్లకు ఆరు నెలలుగా వేతనాల్లేవు ఎంపీ రఘునందన్‌రావు**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో పనిచేస్తున్న స్వీపర్లకు గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంపై మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రంగా స్పందించారు. బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ భారతీయ మజ్దూర్ సంఘం ఆధ్వర్యంలో స్వీపర్లు ఎంపీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆరు నెలలుగా జీతాలు అందక స్వీపర్లు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీకి వివరించారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్వీపర్ల సమస్యపై స్పందించిన ఎంపీ రఘునందన్‌రావు కార్మికులకు అండగా ఉంటానని, జీతాలు చెల్లించకపోతే స్వీపర్లతో కలిసి చీపుర్లు చేతబట్టి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించినట్లు బీఎంఎస్ నాయకులు తెలిపారు. మార్కెట్ చైర్మన్లను నియమించడం, రాజకీయాలు చేయడం కంటే ముందుగా నెలల తరబడి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న స్వీపర్లకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్యను వెంటనే పరిష్కరించి బకాయి వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్‌రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మార్కెట్ స్వీపర్ల సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు కేంద్రం అండ.. చేనేతకు కొత్త ఊపిరి

**అగ్గిపెట్టెలో ఇమిడే చీరల తయారీ నైపుణ్యానికి గుర్తింపు: ఎంపీ రఘునందన్‌రావు**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ అగ్గిపెట్టెలో ఇమిడే చీరలను తయారు చేసే అరుదైన నైపుణ్యం కలిగిన నేత కార్మికులను గుర్తించి, వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. నేత కార్మికుల ఆర్థికాభివృద్ధి కోసం బ్యాంకుల ద్వారా రాయితీపై రుణాలు అందిస్తూ చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పద్మశాలి సంఘం భవనం వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న వంటశాల నిర్మాణానికి ఆదివారం ఎంపీ రఘునందన్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతులు, చేనేత కార్మికులు వెన్నెముక లాంటి వారని అన్నారు. గజ్వేల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ కు 20 లక్షల రూపాయలు ఎంపీ నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద పద్మశాలి ఫంక్షన్ హాల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. తరతరాలుగా వస్తున్న చేనేత కళను కాపాడటంతో పాటు నేతన్నల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణ సదుపాయాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సౌకర్యాలు, చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించేందుకు కేంద్రం కృషి చేస్తోందని ఎంపీ తెలిపారు. నేతన్నలు తయారు చేసే సంప్రదాయ ఉత్పత్తులకు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడే చీరల వంటి అరుదైన కళాత్మక ఉత్పత్తులను తయారు చేసే నైపుణ్యం తెలంగాణ చేనేత కార్మికుల ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. చేనేత రంగాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, నేత కార్మికులకు మెరుగైన ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని రఘునందన్‌రావు పేర్కొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను నేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవదాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు స్వర్గం రాజేశం, పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా వేల్పుల కుమారస్వామి విజయం

అగ్నిధార న్యూస్ మంథని :



చైర్మన్ గా ఎన్నికైన వేల్పుల కుమారస్వామి

మంథని మండల కేంద్రము లోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ నూతన చైర్మన్‌గా వేల్పుల కుమారస్వామి ఎన్నికయ్యారు. శనివారం హాస్టల్ ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ సమక్షంలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. చైర్మన్ పదవికి వేల్పుల కుమారస్వామి, పి.శేఖర్ పోటీ చేయడంతో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహించారు. మొత్తం 62 మంది తల్లిదండ్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపులో కుమారస్వామికి 35 ఓట్లు, పి.శేఖర్‌కు 25 ఓట్లు లభించగా, రెండు ఓట్లు చెల్లుబాటు కాలేదు. అనంతరం వైస్ చైర్మన్‌గా వేల్పుల మొగిలి, ప్రధాన కార్యదర్శిగా సాదుల శ్రీనివాస్, కోశాధికారిగా జంజర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా నల్లి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,ఆగస్టు 09:(కమాన్ ప్రెస్ క్లబ్ న్యూస్)

కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణలో ఎమ్మెల్యే విజయరమణారావు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ,ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు,గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుమలేష్,జనరల్ సెక్రెటరీ ఆయుబ్ మహమ్మద్,రాకేష్,ఓదెల,జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్,దేవేందర్ తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన గజ్వేల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు.



అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎంపీని కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ రఘునందన్ రావును కోరినట్లు తెలిపారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించారని, రాబోయే రోజుల్లో సంఘం భవన నిర్మాణానికి అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎంపీకి ఈ సందర్భంగా అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ఉపాధ్యక్షుడు డబ్బేట సురేష్, ప్రధాన కార్యదర్శి బాకీ శ్రీనివాస్, కోశాధికారి ఆల్వాల యాదగిరి, సీనియర్ ఫోటోగ్రాఫర్లతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్లు పట్టణంలో 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం మరియు ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరుడు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం, త్యాగం మనందరికీ ఆదర్శమన్నారు. 'జల్, జంగల్, జమీన్' కోసం ఆయన చేసిన ఉద్యమం నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం జరిగిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు పిలుపునిస్తూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో, ప్రజాసేవలో యువత మరింత చురుకుగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ సహకారం తో తాగునీటి పరిశుభ్రతకు చర్యలు



**సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోనీ గడ్డ మీది తండా గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డ మీది తండా గ్రామ సర్పంచ్ బాణావత్ సరోజ బీమ్లల్,గ్రామ ఉప సర్పంచ్ ఇస్లవత్ శాంతి జాన్య ,మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వర్ష కాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను ఛైర్మన్ సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**అగ్నిధార న్యూస్ మంథని :**

యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ పెంటరీ రాజు, మంథని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా కాంగ్రెస్ జెండా వద్ద యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేసి మంథని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో కేకు కటింగ్ చేసారు. అనంతరం సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ అస్పటల్ లో రోగులకు పండ్లు, బ్రేడు పంపిణి చేసారు.



**యువతే కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక :**
**యువతే దేశ భవిష్యత్తు -- యువతే మార్పుకు మార్గదర్శకం :**

యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని నాయకులు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,ఎస్సి సెల్ మండల్ అధ్యక్షులు మంథని రాకేష్,మాజీ ఎంపిపి కొండా శంకర్, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ...భారత యువజన కాంగ్రెస్ 1947లో భారతదేశ విభజన తర్వాత 1960ల చివరి వరకు భారత జాతీయ కాంగ్రెస్ విభాగం ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు యువజన కాంగ్రెస్‌ను కాంగ్రెస్ పార్టీ ఫ్రంటల్ సంస్థగా స్థాపించడం ద్వారా సామాజిక సేవ చేయాలనే లక్ష్యంతో కొత్త కోణాన్ని అందించారు. ప్రియా రంజన్ దాస్మున్సీ భారత యువజన కాంగ్రెస్ మొదటి అధ్యక్షురాలు, తరువాత భారత మంత్రివర్గంలో ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అయ్యారు. చాందీ ఊమెన్ నేషనల్ ఔట్రీచ్ చైర్మన్ నారాయణ్ దత్ తివారీ మొదటి రాష్ట్రపతి. జితిన్ ప్రసాద భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారని,1970వ దశకంలో సంజయ్ గాంధీ నాయకత్వంలో యువజన కాంగ్రెస్ చెట్ల పెంపకం, కుటుంబ నియంత్రణ వంటి కార్యక్రమాలను చేపట్టింది. గృహ హింస ఉ వరకట్న మరణాలకు వ్యతిరేకంగా పోరాడింది. సంజయ్‌గాంధీ మరణానంతరం రాజీవ్‌గాంధీ యువజన కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టారు. అతను 1984లో ప్రధానమంత్రి అయిన తర్వాత రాజీవ్ గాంధీ ఓటింగ్ వయస్సును 18కి తగ్గించారు. రాహుల్ గాంధీ 2007 సెప్టెంబరు 24న అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా నియమితుడై జాతీయ తో పాటు ఇండియన్ యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించారని అన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్రానికి అనేక నిధులతో పాటు మంథని నియోజకవర్గనికి వేలాది కోట్ల నిధులు కేటాయించి మంథని లో రోడ్లు వెడల్పు కావచ్చు మున్సిపల్ ఆఫీస్,ఎమ్మెర్వో,ఆర్డివో అన్ని ఆఫీస్ లో ఒకేదగ్గర హంగులలతో సమికృత భవనాన్ని అలాగే,50 పడకల హాస్పిటల్, నిరుద్యోగులందరు ఉద్యోగులుగా మారాలని ఇటీవల ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. మంథని ఉన్న చెరువులన్నీ సుదరికరణ చేసారని,రామగిరి మండలంలో వేల కోట్లతో కొకకోలా కంపెనీని ఇటీవల కంపెనీ యొక్క ప్రతినిధులతో భూమి పూజ చేసారని అలాగే టీపీసీసీ ప్రధానకార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు కాంగ్రెస్ పార్టీ లో యువత కి అనేక పదవులు వస్తున్నాయంటే దానికి నిదర్శనం శ్రీను బాబే అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన రాత్రి పగలు తేడాలేకుంట పని చేస్తున్నారని,యూత్ కాంగ్రెస్ నాయకులు మంథనిలో చాలా మంది సర్పంచులు, ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు చాలామంది అయ్యారని,ఎల్లకాలం మంథని అడ్డ శ్రీధర్ బాబు దేనని నాయకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్ లు, గ్రామ ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వార్డుసభ్యులు అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

1,50,000 వేల రూపాయల తో త్రాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

మాడుగుల మండలం,పకీర తండాలో ఐక్యత ఫౌండేషన్ సహాకారంతో 1,50,000 ఒక లక్ష యాభై వేల రూపాయలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అలాగే తండాలో ఘనంగా నిర్వహించిన సీత్ల భవానీ పండుగ వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన త్రాగునీరు అనేది సౌకర్యం మాత్రమే కాకుండా,ప్రతి మనిషి ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రాథమిక అవసరం, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడటం బాధాకరం, అందుకే ప్రతి తండా ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన, రక్షిత త్రాగునీరు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం,అని తెలిపారు, పకీర తండా ప్రజలు త్రాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, ఐక్యత ఫౌండేషన్ సహాకారంతో రూ.1.50 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ఒక ప్రాంతం అభివృద్ధి చెందిందంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదు.. అక్కడి ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితం అందించడమే నిజమైన అభివృద్ధి, అందులో స్వచ్ఛమైన త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఉంది అని అన్నారు, పకీర తండాతో పాటు నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండాకు, గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా మా వంతు కృషి చేస్తాం, ప్రజలకు అవసరమైన చోట సేవ చేయడం.. మాట ఇవ్వడం మాత్రమే కాకుండా, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే మా లక్ష్యం అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు,గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహాకారం ఎల్లప్పుడూ కొన సాగుతుందని,ప్రజలకు అవసరమైన మౌలిక



వసతులు కల్పించడంలో ఐక్యత ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు, త్రాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు వంటి ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే తండాలో నిర్వహించిన సీత్ల భవానీ పండుగ వేడుకలకు నన్ను ఆహ్వానించి ఇంత గొప్ప స్వాగతం పలికిన తండా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ,మన సంస్కృతి,సంప్రదాయాలు మన సమాజానికి గొప్ప వారసత్వమని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు, తండా ప్రజలతో కలిసి సీత్ల భవానీ పండుగలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుతూ,ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం తనకు ఎంతో సంతోషాన్నించిందని తండా ప్రజల అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తండావాసులు మాట్లాడుతూతమ త్రాగునీటి సమస్యను గుర్తించి వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.త్రాగునీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తమకు ఇప్పుడు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శుద్ధమైన త్రాగునీటి సౌకర్యం కల్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ శారద శ్రీను, ఉప రాజేందర్ నాయక్, మాజీ సర్పంచ్ పద్మ జగదీష్, వార్డు సభ్యులు బుజ్జి, రవి, లచ్చి,మాజీ వార్డు సభ్యులు భీక్య,రాజు, బీక్కి లతో పాటు మాడుగుల ఐక్యత ఫౌండేషన్ ఇంచార్జి సూదిని జైపాల్ రెడ్డి మరియు తండా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలార్దేవుపల్లి,కాటేదాన్, శంషాబాద్ లో ఘనంగా బోనాల వేడుకలు**

**పలు ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ :** అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని, కాటేదాన్, బుద్వేలు, మదుబన్ కాలనీ, పద్మశాలిపురం,శంషాబాద్ మండలంలో పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ ని అతిపెద్ద పండుగ అన్నారు. ఉదయాన్నే మహిళలు ఎంతో పవిత్రంగా బోనాన్ని పూజించే అమ్మవారికి సమన్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు.

# ఉచిత పథకాలపై వ్యాఖ్యలను పునఃపరిశీలించాలి

**పేదలకు సంక్షేమం అందడం ప్రభుత్వాల బాధ్యత**

**కార్పొరేట్ బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాలి: బొమ్మెర శ్రీనివాస్**

**అగ్ని ధార న్యూస్ ,(కొత్తగూడెం):**



ఉచిత పథకాల వల్ల ప్రభుత్వాలు దివాలా తీస్తున్నాయన్న తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యలను షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ ఖండించారు. ఆదివారం కొత్తగూడెంలోని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజమైన నిరుపేదలకు పూర్తిస్థాయిలో చేరడం లేదని అన్నారు. మధ్యవర్తుల జోక్యంతో పథకాల ప్రయోజనాలు అర్హులకు అందడం లేదని ఆరోపించారు. పేద, మధ్యతరగతి ప్రజలు పన్నుల రూపంలో ప్రభుత్వాలకు ఆదాయం సమకూరుస్తున్న నేపథ్యంలో సంక్షేమ పథకాలను ప్రభుత్వాలపై భారంగా చూడటం సరికాదని పేర్కొన్నారు. మరోవైపు బ్యాంకులకు భారీగా బకాయిలు చెల్లించకుండా ఉన్న కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారుల నుంచి బకాయిలను సమర్థంగా వసూలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు, నిరుద్యోగులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థంగా అందేలా ప్రభుత్వాలకు మార్గదర్శనం చేయాలని న్యాయవ్యవస్థను కోరారు. నిజమైన పేదల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడే సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, వాటి అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని బొమ్మెర శ్రీనివాస్ సూచించారు.

# అర్చన కాలనీలో ఘనంగా ఆషాఢమాస బోనాలు

**మేడ్చల్ :** ఆషాఢ బోనాల సందర్భంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ – పూడూరు డివిజన్‌లో గల కిష్టాపూర్ అర్చన కాలనీలో ఆదివారం నల్లపోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఉదయం ఘటమును ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగింది. అనంతరం కాలనీ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నల్లపోచమ్మ అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మణికొండ లోని వెంకటేశ్వర కాలనీలో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**రాజేంద్రనగర్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలోని నెక్నంపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని మైసమ్మ గుడి వద్ద బోనాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారికి ప్రార్ధనలు చేసినట్లు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నేక్నంపూర్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, నాయకులు కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, వేణు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ బోనాల వేడుకల్లో పాల్గొన్న మల్ రెడ్డి రంగారెడ్డి...



మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పేర్కొన్న ఎమ్మెల్యే...

గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం...

**ఇబ్రహీంపట్నం :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జరిగిన మహంకాళీ బోనాల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా... ఎమ్మెల్యే రాకతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మల్ రెడ్డి రంగారెడ్డికి ఘనస్వాగతం పలికారు. బీరప్ప స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్తులు బోనాల వేడుకకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం....రాయపోల్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కు చెందిన రూ.20లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే, హెచ్ఎండీఏ నిధులు రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం అభివృద్ధిలో పోటీపడేలా నిధుల కేటాయింపు చేస్తున్నట్లు మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎంసి వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com